Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4
సంచిక : 49

శుక్రవారం
జూలై,28,2023

పేజీలు - 8 వెల- రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## జిల్లాలోని మారుమూల ప్రాంతాలపై దృష్టి పెట్టండి -మంత్రి ఈశ్వర్ సూచన



జగిత్యాల జులై 27 (ప్రజా మంటలు) : వర్ష ప్రభావంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతధికారులతో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ధర్మపురిలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందని, శ్రీరామ సాగర్ ప్రాజెక్ట్ గేట్లు తెరవడం, కడెం వరదాతో కమ్మునూర్ వంతెన వద్ద నీటిప్రవాహం పెరఉతున్న సందర్భంగా జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, అధికారు తగిన ఏర్పాట్లు చేసుకొని ప్రజలకు అండగా ఉండాలని మంత్రి కోరారు. నిండుకుండాల్లా ఉన్న చెరువు కట్టాల పైప్రతిక్షణం నిఘా ఉంచాలని, మల్లాపూర్, మేడిపల్లి, గొల్లపల్లి, సారాంగపూర్ మండలాల్లోని మారుమూల ప్రాంత గ్రామాల ప్రజలతో స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షించుకొని, నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఇందులో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జేడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, జిల్లా ఎస్పీ భాస్కర్, అడిషనల్ కలెక్టర్లు లత, దివాకర్. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డీజీపీ కార్యాలయంలో ఫ్లడ్ మానిటరింగ్

### - డీజీపీ అంజనీ కుమార్

హైదరాబాద్, జూలై 27: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్నభారీ వర్షాల నేపథ్యంలో పరిస్తుతులను ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సహాయ పునరావాస కార్యక్రమాలపై సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించేందుకు డీజీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. వివిధ జిల్లాల్లోని పరిస్తితులు, సహాయ కార్యక్రమాలను డీజీపీ అంజనీ కుమార్ తోసహా అదనపు డీజీ లు శివధర్ రెడ్డి, సంజయ్ కుమార్ జైన్, విజయ్ కుమార్ లతోపాటు పలువురు సీనియర్ పోలీస్ అధికారులు ఈ కేంద్రం ద్వారా పర్యవేక్షిస్తున్నారు. డీజీపీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా రాష్ట్రంలో ఏ ప్రాంతంలో నైనా రహదారులు, దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడితే సెటిలైట్ ద్వారా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకై తగు ఆదేశాలు జారీ చేస్తున్నారు.



## మోరంచపల్లి గ్రామస్తులను రక్షించిన రెస్క్యూ బృందాలు..!



జయశంకర్ భూపాలపల్లి,జూలై,27: రెండు మూడురోజులుగా కురుస్తున్న జడివానకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. గ్రామ శివారులో ఉన్న వాగులోకి భారీగా వరద చేరడంతో గ్రామంలోకి ముంచెత్తింది. దీంతో ఇండ్లన్నీ నీటమునిగాయి. సమాచారం అందుకున్న అధికారులు గ్రామస్తులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. సహాయక బృందాలు గ్రామానికి చేరుకొని దాదాపు 200 మంది వరకు ప్రజలను సురక్షితంగా కాపాడారు. ముంపు ప్రాంతం నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతానికి బోట్ల ద్వారా తరలించారు. అక్కడి నుంచి పునరావాస కేంద్రానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తరలించాయి.

వరదలో ఇంకెవరైనా చిక్కుకున్నారేమోననని సహాయక బృందాలు గాలిస్తున్నాయి. మోరంచపల్లిలో రెండు ఆర్మీ హెలికాప్టర్ల సహాయంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, వర దలపై సమీక్ష నిర్వహించిన సీఎం కేసీఆర్ మోరంచపల్లిలో చిక్కుకు న్న ప్రజలను రక్షించేందుకు హెలికాప్టర్‌ను పంపాలని సీఎస్‌ను ఆదేశించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ మిలటరీ అధికారులతో సీఎస్ శాంతికుమారి సంప్రదింపులు జరిపారు. సహాయక చర్యల్లో సాధారణ హెలికాప్టర్ వినియోగించడం కష్టంగా మారడంతో సైన్యంతో చర్చలు జరిపారు. సైన్యం అంగీకారం తెలపడంతో ఆర్మీకి చెందిన రెండు హెలికాప్టర్లను ప్రభుత్వం మోరంచపల్లి గ్రామానికి పంపి.. సహాయక చర్యలు చేపట్టింది.

## గుండెపోటుతో పటాన్‌చెరు ఎమ్మెల్యే కుమారుడు మృతి

పటాన్‌చెరు,జులై 27:
పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి (30) గుండెపోటుతో గురువారం ఉదయం హఠాన్మరణం చెందారు. కిడ్నీలు పాడవడంతో కొన్ని రోజుల క్రితం నుంచి అనారోగ్యంతో కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజా మున 2 గంటల ప్రాంతంలో గుండెపో టు వచ్చి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన మృతి చెందారు. విష్ణువర్ధన్‌రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందు తుండగానే ఆయనకు కామెర్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో విష్ణువర్ధన్‌కు వైద్యులు డయాలసిస్ చేశారు. గత కొద్ది రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే తెల్లవారు జామున 2 గంటలకు గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని గురువారం ఉదయం ఎమ్మెల్యే మహిపా ల్‌రెడ్డి నివాసానికి తరలించారు. కుమారుడి మృతితో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.





## కాజీపేట్ ట్రాక్ పై వరద నీరు..
## పలు రైళ్లు రద్దు..
### మరికొన్ని దారిమళ్లింపు...!

కాజిపేట,జూలై,27: హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు వచ్చి చేరడంతో ప్రజల నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కుండపోత వర్షం కురుస్తోంది. రైల్వే ట్రాక్‌లపై కూడా వర్షపు నీరు వచ్చి చేరడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా హసన్ పర్తి- కాజిపేట మార్గంలో ట్రాక్‌పైకి భారీగా వర్షపు నీరు నిలిచి పోవడంతో వెంటనే రైల్వేశాఖ అప్రమత్తమైంది.

## మరో మూడు రోజులు భారీ వర్షాలు..
### పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ



హైదరాబాద్,జూలై,27: తెలంగాణలో రాగల మూడురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడిన తీవ్ర అల్పపీడనం గురువారం నాటికి బలహీనప డిందని, ప్రస్తుతం దక్షిణ ఒడిశా, పరిసరాల్లోని ఉత్తర ఆంధ్రప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్త వరకు కొనసాగుతుందని చెప్పా రు. రుతుపవన ద్రోణి బికానర్, కోట, రైజన్, దుర్గ్, దక్షిణ ఒడిశాతో పాటు పరిసరాల్లోని ఉత్తర ఆంధ్రా అల్పపీడన ప్రాంతం మీదుగా తూర్పు ఆగ్నేయ దిశగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపారు. షీయర్ జోన్ వెంట సగటు సముద్రమట్టం 3.1 కిలోమీటర్ల నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు స్థిరంగా కొనసాగుతుందని, ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణ వైపు వంపుగా ఉందని పేర్కొన్నారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ మేరకు వాతావరణశాఖ ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

## సుప్రీంకు వెళ్లనున్న వనమా..
### హైకోర్టు తీర్పుపై సవాల్..!



హైదరాబాద్,జూలై,27:
కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పుపై ఆయన సుప్రీంకోర్టు కు వెళ్లనున్నారు. ఈ నెల 25 హైకోర్టు తీర్పు ఇవ్వగా, ఆ వెంటనే వనమా సింగిల్ జడ్జి బెంచ్ ముందుకు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తీర్పుపై స్టే ఇవ్వాలని కోరారు. అయితే.. ఇరు వర్గాల వాదోపవాదనలు విన్న కోర్టు నిన్న ఆ తీర్పును రిజర్వ్ చేసింది. కాగా, ఇవ్వాల మధ్యాహ్నం కోర్టు తీర్పు వెలువరించింది. వనమా స్టే ఇవ్వాలన్న పిటిషన్ ని కోర్టు కోట్టేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్టు సమాచారం. వనమా తరపున న్యాయవాదులు ఢిల్లీలో వాదనలు వినిపించనున్నారు. శుక్రవారం సుప్రీంకోర్టు ఈ తీర్పుపై సవాల్ చేయ నున్నారు. దేశంలో ప్రముఖ న్యాయవాది వనమా వెంకటేశ్వరరావు తరపున వాదించను న్నట్టు తెలుస్తోంది. ఇక.. ఇప్పటికే ఈ విషయంలో బీఆర్ ఎస్ పార్టీ అధిష్ఠానం వనమాకు సపోర్టుగా నిలిచింది. రాజకీయాల్లో ఇలాంటివన్నీ కామన్‌గా జరుగుతాయని, అధైర్యపడొద్దని అధిష్ఠానం నుంచి భరోసా అందినట్టు తెలుస్తోంది.

## చెరువులు,వాగుల వద్దకు వెళ్లొద్దు... ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
### సిద్దిపేట పరిస్థితిపై అధికారులతో టెలి కాన్ఫ రెన్స్...



సిద్ధిపేట,జూలై,27: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపపథ్య ంలో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు సిద్ధిపేట పరిస్థి తులను అధికారులను తెలుసుకున్నారు. అన్ని చెరువులు, కుంటలు, వాగులు, వంకల వద్ద పరిస్థితులు పరిశీలించా లని ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఆదేశించారు. చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దని, విద్యుత్తు, విద్యుత్ ఉపకరణాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మంచి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే వారు మున్సిపాలి టీలో సమాచారం అందిస్తే పునరాసం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మంత్రి ఆదేశాలతో మున్సిపల్ పాలకవర్గం, పోలీసులు బృందంగా ఏర్పడి అన్ని చెరువులు, వాగులు, వంకల వద్ద పరిస్థితులను పరిశీలిస్తున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వన్ టౌన్ సీఐ కృష్ణారెడ్డి, మంత్రి ఓ ఎస్డీ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఇన్‌చార్జి చైర్మన్ కనకరాజు, పలువురు కౌన్సిలర్లు పట్టణ మంతా కలియ తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.



## చేతనైతే సహాయక చర్యల్లో పాల్గొనండి

వర్షాలను కూడా రాజకీయం చేయడం సరికాదు.. : మంత్రి కేటీఆర్
హుస్సేన్ సాగర్‌లో వరద పరిస్థితిని పరిశీలించిన కెటిఆర్
హుస్సేన్ సాగర్‌లో వరద పరిస్థితిని పరిశీలించిన కెటిఆర్
జంట నగరాలలోని వర్ష ప్రభావిత ప్రాంతాలలో కెటిఆర్ పర్యటన

హైదరాబాద్,జూలై,27: హైదరాబాద్‌లో వారం రోజులుగా ఎడతెరపిలేకుండా వానలు కురుస్తున్నాయని, దీంతో హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద వచ్చి చేరుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో వరద పరిస్థితిని మంత్రి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. వర్షకాలం ప్రారంభానికి ముందే నాలాల్లో పూడిక తీశామని చెప్పారు. చెరువుల్లోనూ తక్కువ నీటిమట్టం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు. నగరంలో ఎస్సార్‌డీపీ చేపట్టకముందు లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యేవని చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో చేతనైతే ప్రతిపక్షాలు సహాయక చర్యల్లో పాల్గొనాలని మంత్రి కేటీఆర్ సూచించారు. వర్షాలను కూడా రాజకీయం చేయడం సరికాదన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో 14 బ్రిడ్జిలు మంజూరు చేశామన్నారు. అనంతరం ముసారంబాగ్ వద్ద మూసీనదిపై ఉన్న బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో అంబర్ పెట్ లోని మూసారాం బాగ్ బ్రిడ్జి మూసి పరివాహక ప్రాంతాన్ని మంత్రి కేటీఆర్ పరిశీలించారు..

## కడెం ప్రాజెక్టుకు తగ్గుతున్న వరద



నిర్మల్,జూలై,27: తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. కుండపోత వర్షాలతో నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు ఉప్పొంగుతుంది. వరద ప్రవాహం ప్రమాదస్థాయికి చేరడంతో ప్రాజెక్టు 14 గేట్లు తెరిచారు. దీంతో ప్రస్తుతం జిల్లా కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా తగ్గుతోంది. ప్రాజెక్టు వద్దే ఉండి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే రేఖా నాయక్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కడెం ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోందని అధికారులు వెల్లడించారు. కడెంప్రాజెక్ట్ ఇన్ ఫ్లో 2.14 లక్షల క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 2.34 లక్షల క్యూసెక్కులుగా ఉంది.

## ప్రజానాడి




## గళం నత్తి - గానం గాంభీర్యం...
### జోహార్ భాను ప్రసాద్ !! మూగబోయిన పాటల నౌక...

భీమదేవరపల్లి జూలై 27 (ప్రజామంటలు) : వేలాదిమంది ప్రజలను ఆకట్టుకున్న గానం మూగబోయింది. తన పాటతో తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన గ్రామీణ కళాకారుడు మాడుగుల భాను ప్రసాద్ గురువారం మృతి చెందాడు. గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పైనుండి పడి గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భాను అకాల మరణంతో తెలంగాణ కళాకారులు,
ఉద్యమకారులు, శోకసముద్రంలో మునిగిపోయారు. తన మాట నత్తి అయినప్పటికీ పాటను మాత్రం ఉరకలెత్తించడంలో కీలకపాత్ర భానుది. ఉద్యమకాలములో అప్పటికప్పుడు పేపర్ పై రాసుకొని పాడిన పాటలు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి.

ప్రముఖుల దిగ్భ్రాంతి

భాను ప్రసాద్ ఆకస్మిక మరణం పట్ల జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ సంతాపాన్ని ప్రకటించారు. భాను ప్రసాద్ మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జేఏసీ నాయకులు డేగల సారయ్య మాట్లాడుతూ, భాను మరణంతో తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకుణ్ణి, కళాకారున్ని కోల్పోయిందన్నారు. జెడ్పిటిసి వంగ రవీందర్ మాట్లాడుతూ, ఉన్నత స్థాయికి ఎదిగే దశలో అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి తన ఆట, పాటతో తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశారని కొనియాడారు. ప్రముఖుల నివాళులు ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు మండల సురేందర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శరీఫొద్దీన్, మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, టీజేఏస్ ఏదులాపురం తిఉపతి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.



## నేలపోగులలో వర్షానికి కూలిన ఇండ్లు ఆదుకోవాలని యంపిటిసి నర్సయ్య వినతి



జనగామ జూలై 27 (ప్రజామంటలు)

ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం వడ్లకోండ ఎల్లయ్య ఇల్లు వర్షానికి కూలిపోయింది. ఇంట్లోని బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు అన్ని కరాబైయ్యాయి. వీరికి ఎలాంటి ఆస్తులు లేవు నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ వెంటనే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూర్ చేసి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొవాలని నేలపోగుల యంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య కోరారు. అలాగే కందగట్ల యాదమ్మ, బడుగు సత్యయ్య గృహాలు కూలిపోయాయని వీరి కుటుంబాలను కూడా ఆదుకోవాలని కోరారు.

## వర్షంలో సహాయక చర్యలు పాల్గొన్న డా. కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ నాయకులు



కోరుట్ల టౌన్ జులై 27 (ప్రజామంటలు)

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోరుట్ల పట్టణంలోని కాలనీలు అన్ని జలమయం అయ్యాయి. ఈ విషయం తెలుకొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కల్వకుంట్ల సంజయ్, పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, బీఆర్ఎస్ నాయకులు వర్షములో ప్రజల భాధలను తెలుసుకొంటూ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను సందర్శిస్తూ, వరదల వల్ల వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొంటూ తమ బృందంతో సహాయక చర్యలు చేపట్టారు. వరద నీరు త్వరగా తొలగించేందుకు అధికారుల తో మాట్లాడుతూ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. డా. సంజయ్ మాట్లాడుతూ.... ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయకు రావద్దని విద్యుత్ ఉపకారణాల మరియు విద్యుత్ స్తంబాల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తక్షణ సహాయం 9440071179, 919533834935 కొరకు క్రింది ఫోన్ నెంబర్ల లో సంప్రదించాలని కోరారు. ఈ సహాయక చర్యలలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, పొట్ట సురేందర్, ఎండీ అతీక్, చిత్తారీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన భారత్ సురక్ష సమితి నాయకులు



జగిత్యాల జులై 27(ప్రజామంటలు)

జిల్లా కేంద్రంలో గురువారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సేవా కేంద్రాలు దేశంలో ఏర్పాటు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి నాయకులు ఎసిఎస్ రాజు, అక్కినపల్లి కాశీనాథం మాట్లాడుతూ.... పీఎం కిసాన్ సేవా కేంద్రాలు దేశ వ్యాప్తంగా 2 లక్షల 85 వేలు కాకుండా తొలి దశలో 1 లక్ష 25 వేలు కేంద్రాలు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. వీటితో తెలంగాణలో నాలుగువేల కేంద్రలు అందుబాటులోకి రానున్నాయని ఈ కేంద్రంలో ఎరువులు, విత్తనాలు సహా అన్ని సేవలు ఒకేచోట వ్యవసాయరంగానికి సంబంధించి అన్ని రకాల సేవలు ఒకే చోట లభ్యమయ్యేలా దేశవ్యా ప్తంగా ప్రధాని కిసాన్ సేవాకేంద్రాలు ను దేశంలో ఏర్పాటు చేసిన సందర్భంగా పాలాభిషేకం చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలోని ఎరువుల దుకాణాలన్నింటినీ కిసాన్ సేవాకేంద్రాలుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా మొత్తం 2.80 లక్షల కేంద్రాలు ఏర్పాటు కానుండగా తొలిదశలో గురువారం 1.25 లక్షల కేంద్రాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ ఏసిషఎస్ రాజు, బండారి మల్లికార్జున్, అక్కినాపెళ్ళి కాశీనాథం, వేముల దేవరాజం, ఒడ్డపెల్లి మురళి, షీల గంగారం, సిరిపురం గంగారం, వనమాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధలో.... జనగామ.... ప్రభుత్వం కూలిపోయిన ఇండ్లకు రూ. 5 లక్షల నష్టపరిహారం చెల్లించాలి



జనగామ జూలై 27 (ప్రజామంటలు)

గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు జనగామ పట్టణమంతా జలమయంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనంతరం ఏర్పడ్డ మొదటి మున్సిపాలిటీ జనగామ జనగామ పట్టణం రోజు రోజుకూ విస్తరిస్తున్న మున్సిపల్ పాలకవర్గం జనగామ పట్టణంలో నుండి విడుదలవుతున్న మురికి నీటిని బయటికి పంపడంలో ప్రణాళిక వేయడంలో మున్సిపల్ పాలకవర్గం విఫలమైందనే విమర్శలు వినబడుతున్నాయి. గత వారం రోజులుగా నిరాటంకంగా కురుస్తున్నవర్షాలకు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమై ఇంట్లో ఉన్న బియ్యం నిత్యవసర వస్తువులు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. వర్షం నీరు ఇండ్లలోకి చేరడంతో విష సర్పాలు ఇండ్లలోకి వస్తున్నాయి. రాత్రంతా నిద్ర లేక ఇళ్లలోకి చేరిన నీరును ఎత్తిపోస్తూ తినడానికి తిండికి లేక అనేక అవస్థలు ప్రజలు అవస్థ పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరుతో ఇండ్లు మునిగిపోయిన కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది వర్షానికి కూలిపోయిన ఇండ్లకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, వర్షానికి తడిసి ముద్దయిన వారికి పదివేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ఇప్పటికైనా లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అధికారులు సందర్శించి తగు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సమీకరించి సిబ్బంది ఇస్తామని పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా సుంచు విజేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాలను పర్యటించిన నాయకులు పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం, నాయకులు భాషాపాక విష్ణు, కచ్చగళ్ళ వెంకటేష్, దేవులపల్లి యాదగిరి, కొన్నే శాంత, పార్నంది మల్లమ్మ, గడ్డం జ్యోతి, దండం పోచమ్మ, ఊడుగుల నర్సమ్మ, ఉడుగుల వజ్రమ్మ, యాదగిరి ఎల్లయ్య పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొవడానికి ప్రభుత్వం దగ్గర ప్రణాళిక లేదు

### -టిపిసిసి మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

జనగామ జూలై 27 (ప్రజామంటలు)



ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలలో కురుస్తున్న వర్షం మూలంగా సంభవిస్తున్న వరదలకు ప్రజలు నరకాన్ని అనుభవిస్తున్నారని, దీనికి మంత్రి దయాకర్ రావు, ప్రభుత్వం బాధ్యత వహించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి మెంబర్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లడిస్తున్నారని అన్నారు. వరంగల్ నగరంలో రోడ్లపై 5, 6 ఫీట్ల లోతు నీరు ప్రవహించి ఇండ్లలోకి నీరు చేరుతున్నదని, తోరూర్ మండలంలో చెరువుల గండ్లు పడే పరిస్థితి వచ్చిందని, జనగామ పాలకుర్తి మధ్యలో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. చాలా ప్రాంతాల్లో పంట నీటమునిగి రైతులకు కన్నీరే మిగిలిందన్నారు. దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలో దళితవాడలో గత 8 నెలలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పాత ఇంటి ప్రభుత్వం కూల్చి వేసిందని, దీంతో దాదాపు 31ఇండ్లకు చెందిన ప్రజలకు నిలువ నీడ లేకుండా పోయిందని, ఈ వర్షంలో అత్యంత దుర్భర జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ ఈ ప్రభుత్వం ముఖ్యంగా స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యం ఎదుర్కొనేందుకు ఏ ప్రణాళిక లేదని, కేవలం బడులకు సెలవు ప్రకటించడం తప్ప చేసేది ఏమి లేదని అన్నారు. అక్కడక్కడ ఏదో చేస్తున్నట్లు నటించడం పరిపాటైపోయిందని, పరిపాలన దృష్టి లోపాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు కనీస అవసరాలు తీర్చాలని డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం

- వీఆర్వో, వీఆర్ఏలను సొంత శాఖలోకి తీసుకువస్తాం
- రైతులందరికి తక్షణమే రైతుబందు విడుదల చేయాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల జూలై 27 (ప్రజామంటలు)

కేసీఆర్ నాయకత్వంలోని భారసా పాలనల రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అయిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాల్లో ప్రజలకు తోడుగా నిలిచేది రెవెన్యూ వ్యవస్తేనని అందులో క్షేత్ర స్థాయిలో పని చేసే వీఆర్వో, వీఆర్ఏలను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వానికి కండ్లు, చెవులని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వివరాల సేకరణ, కులం, నివాస, కుటుంబ సర్టిఫికేట్, కళ్యాణ లక్ష్మి పథకాలు అమలులో క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ కీలకమని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో అధికారులకు గ్రామస్థాయిలో తోడుగా నిలిచేది వీఆర్ఓ, వీఆర్ఎలు మాత్రమేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీతో పాటు అదనంగా పోస్టులు భర్తీ చేస్తారని భావించి తెలంగాణ ఉద్యమానికి విద్యార్థులు,నిరుద్యోగులు బాటలు వేశారని అదనంగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, కనీసం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కూడా భర్తీ చేయడం లేదని, ఉన్న ఉద్యోగాలను రద్దు చేసి నిరుద్యోగుల పొట్టగొడుతున్నరని ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా 23 జిల్లాలు ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యంతోపాటు అదనంగా ఉద్యోగాలు పెరుగుతాయని భావిస్తే కనీసం 23 ఉద్యోగాలు కూడా కొత్తగా భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చేరిక తగ్గిపోతుందన్నారు. రేషనలైజేషన్ నెపంతో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకపోగా కనీసం పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు కూడా భర్తీ చేయడం లేదని ఇదేనా అంటూ ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. రెండేళ్లుగా వీఆర్ఏలు ఉద్యమించడంతో ఎట్టకేలకు ప్రభుత్వం వీఆర్ఎలను క్రమబద్ధీకరించడంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వీఆర్ఏ 22 వేల పోస్టుల్లో వంశపారంపర్యంగా 18 వేల మంది దళితులు కొనసాగుతున్నారని వీరిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేయడంతో రెవెన్యూ వ్యవస్థలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు ఆర్ ఐ లు, టైపిస్ట్ మిగిలారని, దీంతో గ్రామాల్లో రెవెన్యూ ప్రతినిధి కరువయ్యారన్నారు. తహశీల్దార్ కు ఆదయాన్ని సమాకుర్చీపెట్టే రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పగించగా ప్రకృతి వైపరీత్యాల నష్టం అంచనా వేసేందుకు కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించే వారు కనుమరుగయ్యారని దుయ్యబట్టారు. గతంలో వారసత్వ చట్టం అనుగుణంగా వారసులకు భూమి అమలు ఉచితంగా చేశామని అన్నారు. నేడు ధరణితో ఎకరానికి రూ. 2500 ఫీజు వసూలు చేస్తు రైతులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. ధరణితో సామాన్యులపై మరింత భారం వేస్తున్నారని చెబుతూ ధరణికి, రైతుబందుకు సంబంధం ఏమిటని ఆరు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రోజుకు ఎకరం చొప్పున రైతు బంధు నిధులు విడుదల చేస్తామని చెప్పిన సీఎం నెల దాటినా 5 ఎకరాల వరకే ఇచ్చారని ప్రభుత్వం తక్షణమే రైతులందరికి రైతుబందు విడుదల చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో టిపిసిసి నాయకులు బండ శంకర్, జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గాజంగి నందయ్య, జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, రేపల్లె హరికృష్ణ, పుప్పాల అశోక్, నాయకులు చందా రాధాకిషన్, గుంటీ జగదీశ్వర్, జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేందర్, జగిత్యాల మండల మాజీ వైస్ ఎంపిపి జోగినిపెల్లి మహేశ్వర్ రావు, మామిడిపల్లి మహిపాల్ పాల్గొన్నారు.

## వర్షాల బాధితులకు బీజేపీ నేతల సాయం



సికింద్రాబాద్ జూలై 27 (ప్రజామంటలు)

బౌద్ధనగర్ డివిజన్ లోని ఎల్.ఆర్.ఎన్.నగర్, వారాసిగూడ, పార్శీగుట్ట, న్యూ అశోక్ నగర్ నాలా ప్రాంతాల్లోని భారీ వర్షాల బాధితులకు గురువారం సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ బీజేపీ నాయకులు మద్దెర్ల శ్యాంసుందర్ నిత్యవసరాల వస్తువులు, దుస్తులు, జనరల్ మెడిసన్స్, ఫుడ్డు ప్యాకెట్లను అందచేశారు. భారీ వర్షాలకు నానా ఇబ్బందులు పడుతున్న వారికి అవసరమైన సాయం చేశామని, ప్రభుత్వం కూడ స్పందించి, వారిని ఆదుకోవాలని శ్యాంసుందర్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఫైర్ యాక్సిడెంట్ లో తల్లిదండ్రులను కోల్పొయిన ఇద్దరు చిన్నారులకు ఆర్థిక సాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు మద్దెర్ల సురేశ్, వినోద్, సర్వేశ్, ఆనంద్, నరేంద్ర, సంపత్, శ్రీకాంత్, విజయ్ పాల్గొన్నారు.

## వేములవాడతో నిలిచిపోయిన రాకపోకలు



వేములవాడ జూలై 27 (ప్రజామంటలు)

వేములవాడ పట్టణం వర్షాలకు చుట్టూ నీటితో దిగ్బందనమైంది. కోనరావుపేట, మల్లారం రూట్, నిజామాబాద్, శాతరాజ్ పల్లి, సిరిసిల్ల రూట్లో అయ్యప్ప టెంపుల్, చాలా ప్రాంతాల్లో నీట మునిగిన ఇండ్లు, జగిత్యాల రూట్ లో రాకపోకలు బంద్ అయినవి. మాజీ జడ్పి చైర్ పర్సన్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ ఈ ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. అక్కడున్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం, పక్కా ప్రణాళిక లేకపోవడమే కారణమని తుల ఉమ అన్నారు.

## నాలాల్లో చెత్త వేయకండి బౌద్ధనగర్ డివిజన్ లో పర్యటించి చెప్పిన కార్పొరేటర్




సికింద్రాబాద్ జూలై 27 (ప్రజామంటలు)

భారీ వర్షాల నేపద్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ లో పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ గురువారం పర్యటించి, వాన పరిస్థితిని సమీక్షించారు. నాలాల్లోని నీటి ప్రవాహాన్ని, అక్కడున్న చెత్తను పరిశీలించారు. బస్తీ వాసులు నాలాల్లో చెత్త వేయవద్దని కోరారు. రోడ్లపై నిలిచిన నీటిని అత్యవసర జీహెచ్ఎమ్సీ సిబ్బంది తొలగించారు. భారీ వర్షసూచనతో తాము, సిబ్బందితో కలసి నిరంతరాయంగా ఆన్ డ్యూటీలో ఉన్నామని అధికారులు తెలిపారు. పాటు కార్యక్రమంలో జీ.హెచ్.ఎమ్.సీ. ఏఈ శశిధర్, నాయకులు కంది నారాయణ, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెన లేక ప్రజలకు తప్పని తిప్పలు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

### - యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు

భీమదేవరపల్లి జూలై 27 (ప్రజామంటలు)

మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వర్షాకాలంలో వంగర నుండి హన్మకొండ, సిద్దిపేట జిల్లాలలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు వివిధ పనుల నిమిత్తం కల్వర్టు దాటాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. ఇప్పటికైనా స్థానిక ఎంఎల్ఏ స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు అన్నారు.



## జలదిగ్బంధంలో ఇందుర్తి ఒగులాపూర్ గ్రామాలు పొంగిపొరుతున్న వాగులు, ఒర్రెలు భారీగా మత్తడి దూకుతున్న చెరువులు, కుంటలు ఇందుర్తిలో వరదను పరిశీలిస్తున్న ఏసీపీ తాండ్ర కరుణాకర్ రావు





**చిగురుమామిడి జూలై 27 (ప్రజామంటలు)**

వరుసగా కురుస్తున్న వర్షాలకు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మత్తడి దూకడంతో చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాల్లో చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్న వాగులు వంకలు ఇందుర్తి కరీంనగర్ కోహెడ తదితర మెయిన్ రోడ్లను ఎక్కడికి అక్కడ రాకపోకలను నిలిపివేశారు ముఖ్యంగా ఇందుర్తి ఒగులాపూర్ గ్రామాలు జిల్లా దిబ్బంధంలో ఎటు వెళ్లకుండా చుట్టూ నాలుగు పక్కల నీరు చేరడంతో కరీంనగర్ రూరల్ ఏసిపి తాండ్ర కరుణాకర్ రావు సీ.ఐ. ఇంద్రసేనారెడ్డి తో కలిసి వరదను పరిశీలించి ఎవరు రోడ్డు దాటకుండా ముళ్లకంచను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఎవరు కూడా బయటకు రాకూడదని తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ఎస్సై రాజేష్ కి సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా చెరువుల, కుంటల వద్ద ఎవరు కూడా జాలర్లు చాపలు పట్టకూడదని హెచ్చరించారు. వీరితోపాటు తిమ్మాపూర్ ఎస్సై ప్రమోద్ రెడ్డి, తాహసిల్దార్ జింక జయంత్, ఎంపీడీవో మామిడిపల్లి నర్సయ్య, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి, గిరిదావార్లు పూదరి రాజు, శైలజ తదితరులున్నారు.

## గంగమ్మకు పూజలు చేసిన ఎంపిపి వినీత శ్రీనివాస్ రెడ్డి




**చిగురుమామిడి జూలై 27 (ప్రజామంటలు)**

చిగురుమామిడి మండల కేంద్రంలోని ఊర చెరువు గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నిండుకుండలా మారి మత్తడి పోస్తున్నందున ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. పంట, ఆస్తి నష్టం కలగకుండా వరణుడు శాంతించాలని ఆకాంక్షించారు. ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి పుల్ల నతానియల్, తహశీల్దార్ జినుక జయంత్, ఎంపీడీవో నరసయ్య, సర్పంచ్ లక్ష్మణ్, రైసస మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, ఆర్ఐలు పూదరి రాజు, శైలజ, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, గ్రామస్తులు ముక్కెర సదానందం, బెజ్జంకి రాంబాబు, బొలుమల్ల రవీందర్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## కూలిపోయిన నక్క శశిధర్, ఒరగంటి శ్రీనివాస్ ఇండ్లు

### -గృహలక్ష్మి పథకం అమలుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా



**జగిత్యాల జూలై 27 (ప్రజామంటలు)**

జగిత్యాల పట్టణ 12వ వార్డులో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నక్క శశిధర్, ఒరగంటి శ్రీనివాస్ ఇల్లు కూలిపోగా వారిని పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, గృహలక్ష్మి పథకం అమలుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం జగిత్యాల నుండి నిజామాబాద్ రోడ్డు గాంధీ నగర్ లో బ్రిడ్జి కింది నుండి ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట నాయకులు అల్లాల దామోదర్ రావు, బాలే శంకర్, అల్లాల ఆనంద్ రావు,మ్యాకల పవన్, దుమాల రాజ్ కుమార్, ఉప్పరి రెడ్డి, ఎక్కల్దేవి గంగారాం, డాన్ శ్రీను, క్రాంతి, శ్రీనివాస్, అహమ్మద్, యాదగిరి, జగన్, సమీర్, నక్కరాజు, గంగాధర్, రాజేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## వరదల్లో చిక్కుకుపోయిన సోషల్ వెల్ఫేర్ స్కూల్






**ఎల్కతుర్తి జులై 27 (ప్రజామంటలు):**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వరదల్లో చిక్కుకుపోయిన సోషల్ వెల్ఫేర్ స్కూల్లో విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు ఆట స్థలము చెరువులా కనిపిస్తుందని పిల్లలు భయభ్రాంతులకు గురయ్యారు ఎటు చూసినా స్కూల్ ప్రాంగణం మొత్తం నీటిమయం అయిపోయాయి. స్కూల్లో కి వెళ్లడానికి ఎంతో ఇబ్బంది పడ్డ టీచర్స్ దీనికి గల కారణము చుట్టుపక్కల చేసిన వెంచర్లే అని గ్రామస్తులు చెబుతున్నారు. మరోసారి ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో పిల్లలకు ఇబ్బంది పడకుండా ఉండాలని పిల్లల తల్లిదండ్రులకు తెలియపరచి ప్రతి ఒక్క స్టూడెంట్ ను క్షేమంగా ఇంటికి పంపించడం జరిగినది.

## భారీ వర్షాలతో జలమయమైన కోరుట్ల పట్టణం







**కోరుట్ల టౌన్ జులై 27(ప్రజామంటలు)**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల పట్టణం లోని రహదారులు, కాలనీలు జలమయం అయ్యాయి. పట్టణంలోని ప్రకాశం రోడ్డు, ఆదర్శ నగర్, ఝాన్సీ రోడ్డు మరియు రైల్వే ట్రాక్ దగ్గర ఉన్న కాలానీలు చిన్న పాటి చెరువులను తలపిస్తున్నాయి. ఇండ్లలోనికి వరద నీరు పోవడం వల్ల బయటకు రాలేక లోపల ఉ ఒడలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని నాలాల మీద నిర్మాణాలు కట్టడం వల్ల నీరు నిలిచి పోయిందని సంబతిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన లాభం లేకుండా పోయిందని ప్రతి వర్షకాలంలో పరిస్థితి ఈ విధంగానే ఉంటుందని అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ధర్మపురి బార్ అసోసియేషన్ మొదటి అధ్యక్షుడు స్వర్గీయ సత్యనారాయణ సంతాప సభ



**ధర్మపురి జులై 27 (ప్రజామంటలు)**

ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ ఆదేశాల మేరకు బార్ అసోసియేన్ లో బార్ అసోసియేషన్ మొదటి అధ్యక్షులు న్యాయవాది & నోటరీ స్వర్గీయ తిర్మందాస్ సత్యనారాయణ సంస్మరణ సంతాప సభ నిర్వహించగా ముఖ్య అతిథులుగా గౌరవ జడ్జి శ్యాంప్రసాద్ సార్, పబ్లిక్ ప్రాసక్యూటర్ బి. రాజేష్ సార్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం న్యాయవాదులందరితో కలిసి మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్వర్గీయ సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యం ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అలుక వినోద్, కార్య నిర్వహణ కార్యదర్శి బందెల రమేష్, క్రీడా సంస్కృతిక కార్యదర్శి రామడుగు రాజేష్ న్యాయవాదులు సంబరాజులు కార్తిక్, ఇమ్మడి శ్రీనివాస్, పోలంపెల్లి లక్ష్మణ్ జాజాల రమేష్, బత్తిని ఇంద్రకరణ్, ఏంపెల్లి ప్రకాష్, కస్తూరి శరత్, కోర్టు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంగర పోలీసుల అంకితభావానికి మండల ప్రజలు ఫిదా

### భారీ వర్షంలో పోలీసుల డెడికేషన్







**భీమదేవరపల్లి జూలై 27 (ప్రజామంటలు):**

కొద్దిపాటి వర్షం కురిస్తేనే ఇంట్లో నుంచి బయటికి వెళ్లరు. జ్వరం, జలుబు వస్తుందని అందరూ భయపడతారు కానీ, ఓ వైపు వర్షం కురుస్తున్న, రోడ్లపై నీళ్లు నిలిచి ఇబ్బందులు ఎదురవుతున్నా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఔరా! అనిపించుకున్నారు వంగర పోలీసులు. వివరాల్లోకి వెళితే వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వంగర పిఎస్ ఏరియాలో అన్ని గ్రామాలను పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. వంగర గ్రామంలో కాలనీలలో నీరు ఎక్కువగా చేరడంతో ఐదు కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామ గ్రామాన తిరుగుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నుండి కుటుంబాలను వారి బంధువులు లేదా పునరావాస ప్రాంతాలకు తరలించారు. నీళ్లు నిలిచి ఉన్న చోట సహాయక చర్యలు చేపట్టారు. వంగర పోలీసుల అంకితభావానికి మండల ప్రజలు ఫిదా అవుతున్నారు.

## సీపీఆర్ తో ప్రాణాలు కాపాడవచ్చు

## గాంధీలో సీపీఆర్ పై అవగాహన




**సికింద్రాబాద్ జూలై 27 (ప్రజామంటలు)**

దివంగత రాష్ట్రపతి ఏపీజే డా. అబ్దుల్కలాం వర్ధంతిని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేషనల్ సీపీఆర్ వీక్ సందర్భంగా గాంధీ ఆసుపత్రి ఆనస్తీషియా డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మనిషి గుండెపోటుకు గురైనప్పుడు సీపీఆర్ (కార్డియో ఫల్మనరీ రిస్కుసిషెన్) చేసి ప్రాణాలను ఎలా కాపాడావచ్చో అనస్తీషియా విభాగం ప్రొఫెసర్ నాగార్జున చక్రవర్తి స్వయంగా టాయ్స్ (బొమ్మలు) పై సీపీఆర్ చేసి చూపించారు. సమాజంలో ప్రతి ఒక్కరు సీపీఆర్ చేయడం నేర్చుకోవాలని, దీనివలన తాము కూడ ఓ డాక్టర్ లా ఎదుటి వారి ప్రాణాలను కాపాడవచ్చాన్నారు. కార్డియక్ అరెస్ట్ అయినప్పుడు అంబులెన్స్లో ఆసుపత్రికి తీసుకునే విలువైన క్షణాల్లో సీపీఆర్ చేస్తే సదరు మనిషి బ్రతికే అవకాశం ఉంటుందని గాంధీ సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రొ. శోభన్ బాబు, ఆర్ఎంవో%--%1 డా.జయకృష్ణ, డా. యోగేందర్, ప్రొఫెసర్ శ్రీదేవి, డాక్టర్లు, పీజీ విద్యార్థులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య సంస్థ జూమ్ మీటింగ్ లో రేణుకుంట్ల మురళి

**జనగామ జూలై 27 (ప్రజామంటలు)**



ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ సాహితీ సంస్థ ఓపెన్ థిమ్ పై జూమ్ సమావేశం సంస్థ అధినేత కె.కుమార్ ప్రసన్న,సభ్యులు రూపాలి సర్కారి గౌర్, మేరియా ఎల్విరా ఫెర్నాండెజ్ కొరియా, అరిందామ్ రాయ్, సునిత హుసేన్, సయ్యద్ పెరివాజ్ అహ్మద్, శ్వేత ఏ, దివ్య ఓంకారి, శిల్ప ఏషా, నిర్మల మహేష్, జయశ్రీ బ్రావో, జెల్డా కాస్ట్రో, లక్ష్మణ్ రావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ నలుమూలల నుండి కెనడా, యుకే, యుఎస్ఏ, బ్రెజిల్, ఫిలిఫ్ఫిన్స్, సింగపూర్, ఇజ్రాయెల్, నెదర్లాండ్స్, నేపాల్, బంగ్లాదేశ్, జమైకా, ఇండియా దేశాల నుండి ముప్పై ఆరు మంది ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని ప్రకృతి, ఋతువులు, పర్యావరణ పరిరక్షణ మొదలైన అంశాలపై రాసిన కవితలను ఆలపించారని తెలంగాణ నుంచి చురుకుగా పాల్గొంటున్న ఫర్టైల్ బ్రేన్స్ రాష్ట్ర కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో ముల్య ఎల్వా, సరస్వతి పోస్వల్,డాక్టర్ రూపాలి సర్కార్ గౌర్,గంగలక్ష్మి పట్నాయక్, సిల్వియా లే కెంగ్ అంగ్, అలెగ్జాండ్ర పెసరోపోలో, మీనా చౌహాన్, గార్గి షాహ, గార్గి మిశ్రా, డోమినిక్ విన్డామ్, టిల్ కుమారి శర్మ, షరన్ స్వార్తి, మనిటిట హుచిన్ సన్, మీరా భన్సాలి, తస్నీమ్ హుస్సేన్, ఐజాక్ కోహెన్, శ్యాం ప్రసాద్ పట్నాయక్, జయశ్రీ రే, రేణుకుంట్ల మురళి, అంగేలా లాన్స్ బరీ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రైతుల పక్షపాతి మాజీ పార్లమెంటు సభ్యులు రవీంద్ర నాయక్





**జనగామ జూలై 27 (ప్రజామంటలు)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్ రాష్ట్రంలోని సకర్ నుండి వర్చువల్ మీటింగ్ ద్వారా రైతు సంక్షేమ పథకాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దేశమంతా రెడ్డి ఆధ్వర్యంలో వర్చువల్ సమావేశం స్క్రీన్ ద్వారా జెకెఎస్ ఫర్టిలైజర్ షాప్ లో వీక్షించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు రవీంద్ర నాయక్ దశమంత రెడ్డి మాట్లాడుతూ.... భారత ప్రధాని నరేంద్ర మోడీ 8.5 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారన్నారు. దేశంలోని రైతులకు ఇప్పటివరకు రెండు లక్షల 40 వేల కోట్ల రూపాయలు అందించారని, అదేవిధంగా 1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను రైతు సోదరులకు అంకితం చేశారని, వీటి ద్వారా రైతులు ఎరువులు విత్తనాల సలహాలు తీసుకోవచ్చని ఈ సమృద్ధి కేంద్రాలు వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు అనుసంధానమై ఉంటాయని, రైతుల సంక్షేమం కోసం ప్రధాని ఈ కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారని వారు తెలిపారు. భాజపా రైతుల పక్షపాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, లేగ రామ్మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, కొంత శ్రీనివాస్, గుజ్జుల నారాయణ, దేవర ఎల్లయ్య, సంపత్, కోట వినోద్, చంద్రం పాల్గొన్నారు.

## భారీ వర్షాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి

**జనగామ జూలై 27 (ప్రజామంటలు)**



భారీ వర్షాల కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.... రానున్న మరో రెండు, మూడు రోజుల్లో కూడా వర్షాలు భారీగా పడే అవకాశం ఉంటుందన్న వాతావరణ శాఖ వారి హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జనగామ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలోనీ వాగులు, చెరువులు పూర్తిగా నిండి ప్రమాదకర స్థాయిలో ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలు అలాంటి చోటుకి వెళ్లకూడదని పేర్కొన్నారు. తడిసిన విద్యుత్ పరికరాల పట్ల విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలను తాకకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లోనూ పాత ఇండ్లలో ఉన్న వారిని గుర్తించి సురక్షిత ప్రదేశంలో ఉంచాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పొంగుతున్న వాగులు, చెరువుల వద్ద తగు హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలెవ్వరు కూడా బయటకు రావద్దని కోరారు.

# అవిశ్వాసమా...అతి విశ్వాసమా..?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మణిపూర్‌లో కొనసాగుతున్న జాతి హింసపై పార్లమెంట్ అట్టుడుకుతోంది. కొందరు సభ్యులతో ఉన్న గుంపు ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ అంశంపై పార్లమెంట్ లో చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో మొదటి రోజు నుంచి లోక్ సభ, రాజ్యసభలో సమావేశం ప్రారంభం అయిన కొంత సమయానికే మరుసటి రోజుకు వాయిదా పడుతూ వస్తున్నాయి. ప్రధాని మోదీ ప్రకటన చేయకపోవడంతో ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది.లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 543 . ప్రభుత్వ ఏర్పాటుకు సాధారణ మెజార్టీ బలం 272. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమికి 300లకుపైగా సభ్యులు ఉన్నారు. ప్రతిపక్ష కూటమి ఇండియా ఏం చేసినా సరే వారి అవిశ్వాసం కచ్చితంగా వీగిపోతుంది. మంత్రిమండలిపై ప్రవేశపెట్టే ఈ అవిశ్వాస తీర్మానానికి కనీసం 50 మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రతిపక్షాలు ఈ తీర్మానం ప్రవేశపెట్టడానికి స్పీకర్ అనుమతించాల్సి ఉంటుంది. ఒకవేళ తీర్మానానికి స్పీకర్ అనుమతినిస్తే, 10 రోజుల్లోగా స్పీకర్ నిర్ణయించిన తేదీల్లో చర్చ జరగాలి. తరువాత ఓటింగ్ జరిగి, ప్రభుత్వం కనుక ఓడిపోతే వెంటనే మంత్రిమండలి రాజీనామా చేస్తుంది. ప్రభుత్వం కూలిపోయిందంటారు. అవిశ్వాసంపై స్పీకర్ అనుమతి జరిగితే.. చర్చలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై గట్టిగా గొంతు విప్పవచ్చు అనేది ఇండియా కూటమి ప్లాన్ గా కనిపిస్తోంది. దేశంలో 2018లో చివరిసారిగా ప్రధాని మోదీ ప్రభుత్వంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టగా.. ఎన్డీఏ కూటమికి 320కి పైగా ఓట్లు రాగా, విపక్షాల తీర్మానానికి కేవలం 126 సభ్యులు మద్దతిచ్చారు.మణిపూర్ హింసాకాండపై లోక్‌సభలో రూల్ 193 కింద మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్షాలు నోటీసులు ఇచ్చాయి.కాగా, రాజ్యసభలో ప్రతిపక్షాలు ఈ అంశంపై చర్చించేందుకు రూల్ 176, రూల్ 267 కింద నోటీసులు ఇచ్చాయి. ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ సినిమాటోగ్రాఫ్ (సవరణ) బిల్లు, 2023ని రాజ్యసభలో ప్రవేశపెట్టారు. విపక్షాలు మణిపూర్ అంశంపై చర్చకు పట్టుబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. రెండోరోజు సమావేశాలలో చర్చ జరగాలని విపక్షాలు నినాదాలు చేయగా.. లోక్‌సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, మణిపూర్ పరిస్థితిపై ప్రతిపక్ష పార్టీలు సీరియస్‌గా లేవని వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యతో దేశం సిగ్గుతో తల దించుకునేలా ఉందన్నారు. మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని వర్షాకాల సమావేశాలు 3వ రోజు (సోమవారం) సైతం విపక్షాలు పట్టుబట్టాయి. చర్చకు ఎన్డీఏ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, విపక్ష పార్టీలు సహకరించడం లేదని హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ విపక్షాలు నినాదాలు చేయడంతో పార్లమెంట్ ఉభయ సభలు సోమవారం సైతం వాయిదా పడ్డాయి. రాజ్యసభలో ఛైర్మన్ ఆదేశాలను పదేపదే ఉల్లంఘించినందుకు రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ఆప్ నేత సంజయ్ సింగ్‌ను ఈ సమావేశాల నుంచి సస్పెండ్ చేశారు. ఇదే రోజు మూడు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు.ప్రతిపక్ష పార్టీ సభ్యుల నినాదాల మధ్య మంగళవారం బహుళ-రాష్ట్ర సహకార సంఘాల (సవరణ) బిల్లు, 2022ను లోక్‌సభ ఆమోదించింది. మణిపూర్ అంశంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నా, విపక్షాలు సహకరించడం లేదని అమిత్ షా అంటున్నారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## పాత కార్ల అమ్మకాల్లో మోసాలకు చెక్..

పాత (సెకండ్ హ్యాండ్) కార్ల విక్రయాల్లో మోసాల నివారణకు నూతన నిబంధనలను కేంద్ర రహదారి, రవాణా శాఖ ప్రతిపాదించింది. ఇందుకోసం మోటారు వాహనాల నిబంధనలు-1989లోని చాప్టర్-3కి సవరణలు చేస్తూ ముసాయిదా జారీ చేసింది. డీలర్ల ద్వారా జరిగే పాత వాహనాల కొనుగోలు, అమ్మకాలను మరింత పారదర్శకంగా మార్చి, సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికే ఈ సవరణలు ప్రతిపాదించినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

'దేశంలో వినియోగ కార్ల క్రయ, విక్రయాలకు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లూ అందుబాటులోకి రావడంతో, ఈ విపణి మరింతగా విస్తరిస్తోంది. ఇదేక్రమంలో మోసాలూ ఎక్కువవుతున్నాయి. వాహనాన్ని ఒకరి పేరు మీది నుంచి మరొకరికి బదిలీ చేసేటప్పుడు, థర్డ్‌పార్టీ డ్యామేజ్ లయబిలిటీస్‌కి సంబంధించిన వివాదాల పరిష్కార విషయంలో, డిఫాల్టర్లను నిర్ధారించే అంశంలో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. అందుకే తాజా సవరణలు ప్రతిపాదించాం'అని కేంద్ర రహదారి రవాణాశాఖ పేర్కొంది. దీని ప్రకారం..

.రిజిస్టర్డ్ డీలర్లకు ఒక అధీకృత ధ్రువీకరణపత్రం జారీ చేయనున్నారు.ఇది అయిదేళ్లపాటు అమల్లో ఉంటుంది. వాహన యజమాని (రిజిస్టర్డ్ ఓనర్) నుంచి డీలర్‌కు వాహనం వచ్చినప్పుడు అనుసరించాల్సిన విధివిధానాలను ఖరారుచేశారు.

## ప్రతిచోటా అప్రమత్తం కావాలి..!




ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హైద్రాబాద్... నిర్భయ.. కతువా.. బిల్కిస్.. హత్రాస్, దిశ లాంటి ఘటనలు క్షణ క్షణం జరుగుతున్న నేల ఇది. దాడులు జరిగినప్పుడు ఆవేశం, ఆక్రోశం కలగలిపిన ఆవేదనతో మహిళల భద్రత, రక్షణ కోసం పోరాటాలు చేస్తాం. నిందితులను నడిరోడ్డు మీద ఉరి తీయాలంటూ మిన్నంటే నినాదాలతో యావత్ దేశం కదిలిపోతుంది. కాని ఇప్పుడు కళ్లముందు కనబడుతున్న ఓ భయంకర దృశ్యం ఎక్కడో.. ఎప్పుడో పోరాడడం కాదు.. వీధివీధినా మహిళలంతా ఒక్కతాటిపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితిని ముందుకుతెచ్చింది. ఈ పోరాటం బాధితుల కోసమే కాదు.. మన కోసం.. మన బిడ్డల కోసం.. బిల్కిస్ బానో నిందితులు స్వేచ్ఛగా జైలు గోడల నుంచి బయటికి వచ్చేసిన క్షణం ఎందరో బాధితుల వెన్నులో వణుకుపుట్టిన మాట నిజం. తమపై జరిగిన దాడులను బయటపెట్టి న్యాయం కోసం పోరాడే అతి తక్కువ మంది బాధితుల్లో ఒకలాంటి నిర్లిప్తత, నిరాశ కమ్ముకొచ్చాయి. అదే క్షణం మరోపక్క అందుకు పూర్తి వ్యతిరేక వాతావరణంలో కొందరు ఉన్నారు. వయసుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలకు, హత్యలకు పాల్పడే నిందితులకు బిల్కిస్ నిందితుల విడుదలతో ఎక్కడలేని ధైర్యం వచ్చింది. 'నేరం చేసినా నోరు మెదపని బాధితులతో చిక్కు లేదు. ఒకవేళ తెగించి ఎవరైనా చెప్పినా మనకొచ్చిన నష్టం లేదు' అన్న ఆలోచనలు నిందితులను మరింత బరితెగించేలా ప్రోత్సహిస్తున్నాయి.

మొన్న మధ్యప్రదేశ్ భోపాల్‌లో ఓ స్కూలు బస్సులో మూడేళ్ల చిన్నారిపై బస్సు డ్రైవరు కర్కశ దాడికి తెగించాడు. తన మీద జరిగిన ఘోరమేంటో తెలియని పసి వయసు. తన దుస్తులు ఎందుకు తీశాడో.. బ్యాగులో ఉన్న దుస్తులు ఎందుకు వేశాడో అర్థం చేసుకోలేని అమాయకత్వం ఆ పిల్లది. ఎప్పుడూ లేనిది తన వ్యక్తిగత అవయవాల్లో భయంకర నొప్పి ఎందుకు వస్తుందో ఆలోచించే పరిజ్ఞానం లేని పసి హృదయం. నిన్న ఉత్తరప్రదేశ్ లఖింపూర్‌లో చెట్టుకు వేలాడుతున్న ఇద్దరు మైనర్ల మృతదేహాలు. పెళ్లి వద్దన్నందుకు అక్కాచెల్లెళ్లను అత్యాచారం చేసి హత్య చేసి చెట్టుకు వేలాడదీశారు. పొలంలోకి ఈడ్చుకెళ్లి మూకుమ్మడిగా మీదపడి అత్యాచారం చేసి హత్య చేశారు.

ఇప్పుడు హైద్రాబాద్ చంచల్‌గూడకు చెందిన మైనర్‌కు మత్తుమందు ఇచ్చి లాడ్జికి తీసుకెళ్లి రెండు రోజులపాటు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తరువాత రోడ్డుపై వదిలేసి పోయారు. నడవలేని స్థితిలో ఇంజక్షన్లు ఇచ్చిన రెండు చేతులతో సత్తువ లేక తూలుతూ, ఊగుతూ అతి కష్టం మీద రోడ్డు దాటుతున్న బాలికను పోలీసులు గుర్తించారు.

మూడు రోజుల వ్యవధిలో జరిగిన అనేక ఘోరాల్లో ఇవి మాత్రమే బయటికి తెలిశాయి. పై మూడు సందర్భాల్లో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అంటే కాలంతో సంబంధం లేకుండా కోర్టు విచారణ చేయడం, ఎన్నాళ్లకైనా నేరం రుజువై శిక్ష పడుతుందనుకుందాం. కాని చివరికి ఏం జరుగుతుంది? జైలులో వారెంతో మంచివారిగా ముద్రింపబడతారు. ఆ తరువాత సత్ప్రవర్తనతో నడుచుకున్నందుకు ఏ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లోనో.. స్వేచ్ఛగా బయటికి వస్తారు. అచ్చం

**బిల్కిస్ కేసులో జరిగినట్లే..** ఇంతకుముందు నేరం రుజువవ్వడం, విచారణ చేయడం, శిక్ష పడడానికి పోరాటాలు చేసేవారు. అలా చేసినా న్యాయం జరగని బాధితులెందరో.. బిడ్డలను పోగొట్టుకొన్న తల్లిదండ్రుల పోరాటాలు.. న్యాయం కోసం కోర్టు గుమ్మాల ముందు పడిగాపులు పడుతున్న బాధితులు ఎంతోమంది. కాని వరుసగా జరిగిన ఈ ఘటనలు చూస్తుంటే నిందితులు చాలా ధైర్యంగా అఘాయిత్యానికి పాల్పడడం, మాట వినకపోతే హత్య చేయడం కనిపిస్తోంది. కటకటాల్లోకి వెళ్లినా చాలా సునాయాసంగా బయటికి వచ్చేయొచ్చన్న బరితెగింపుకు అద్దం పడుతోంది.ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ఏదో ఒక మూల సమాన హక్కుల కోసం, ఓటు కోసం, విద్య కోసం, ఆస్తి హక్కు కోసం, సమాన వేతనాల వంటి అనేక సమస్యలపై పోరాడి విజయం సాధించిన మహిళలు రక్షణ, భద్రతపై చేస్తున్న పోరాటానికి మాత్రం నేటికీ ముగింపు పడడం లేదు. ఎన్ని పోరాటాలు చేసినా నిత్యం వారి దుస్థితిని ప్రశ్నార్థకం చేస్తున్న ఘటనలే ఎదురవుతున్నాయి. తల్లి ముందు బిడ్డను, బిడ్డ ముందు తల్లిని అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి చంపడం, నేలకేసి బిడ్డ తలను మోదుతున్నా ఆపలేని నిస్సహాయస్థితిలో ఉన్న తల్లి, తలలు లేని శరీరాలకు శవపరీక్ష చేసి ఆ తరువాత తలలు అతికించి మృతదేహాలను బంధువులకు అప్పగించడం వంటివి ఊహించుకోవడానికి కూడా వీలులేని భయంకర దృశ్యాలు. అటువంటి క్రూర నేరాలకు పాల్పడిన నిందితులను గృహప్రవేశం, కొడుకు పెళ్లి, అమ్మ మోకీలు ఆపరేషను అంటూ అనేకసార్లు పెరోల్ మీద బయటకు పంపడం, 'పెరోల్ మీద బయటకు వచ్చి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నార'ని బాధితులు మొత్తుకున్నా పట్టించుకోకుండా.. సదరు నిందితులంతా ఉత్తములంటూ కితాబులిచ్చి.. క్షమాభిక్ష పెట్టడం, సత్ప్రవర్తన కింద విడుదల చేయడం కళ్లారా చూశాం. ఈ దృశ్యమే మన తక్షణ కర్తవ్యాన్నిబోధిస్తోంది. హింస, దాడులు, అత్యాచారం, హత్యలు.. ఇలా ఎన్నోవాటికి బలౌతున్న మహిళల పక్షం నిలబడి చేసే పోరాటాలు ఇక నుంచి దైనందిన జీవితంలో భాగం కావాలి. నేరాలు ఘోరాలు చేసిన వారు విడుదలయ్యేందుకు చట్టాలను సులభంగా మార్చేస్తున్న పాలకులను నిలదీయాలి. మన పోరాటం బాధితుల రక్షణ, భద్రత కోసమే కాదు.. భవిష్యత్తు తరాల మనుగడ కోసం..



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## తల్లిదండ్రులకు పెద్ద సవాల్..



జీవితంలోకి పిల్లలు వచ్చాక తల్లిదండ్రులుగా బాధ్యతలు పెరుగుతాయి. కేవలం పిల్లల అవసరాలు తీర్చడం మాత్రమే కాకుండా వారిని మంచి నడవడిక కలిగిన వారిగా తీర్చిదిద్దడం తల్లిదండ్రులకు ఒక సవాల్. కొంచెం ఎదిగిన పిల్లలకు అయితే ఏదైనా చెప్పడం, వారికి తగిన విధంగా మార్గాలు వెతకడం కొంచెం ఓపిక తెచ్చుకుంటే సాధ్యమవుతుంది. కానీ ఐదేండ్ల లోపు పిల్లలకు ఏ విషయమైనా అర్థం చేసుకునే సామర్థ్యం ఉండదు. వారిని ఓ మంచి నడవడికలోకి తీసుకెళ్లాలన్నా, ఆరోగ్యపరంగా జాగ్రత్తగా చూసుకోవాలన్నా ప్లే స్కూల్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే పిల్లలు ప్లే స్కూల్‌కి వెళ్ళిపోతే ఇక వారు దారిలోకి వచ్చేసినట్టే అనుకోవడం చాలా పొరపాటు. పిల్లలను ప్లే స్కూల్‌కి పంపడానికి ముందు వారిని ఇంట్లోనే సన్నద్ధం చెయ్యాలి. వారితో ఆటలు ఆడించడం, చిన్న చిన్న మెథడ్స్ పూర్తి చేయడం, కార్డ్ బోర్డ్‌లతో పజిల్స్ చేయించడం, బొమ్మలు చూపించి వాటిని గుర్తుపట్టించడం వంటివి చెయ్యాలి. ప్రతి ఒక్కరికీ వయసుకు తగ్గట్టు నిద్ర చాలా అవసరం. అయితే ఈ కాలం పిల్లలు అంత త్వరగా పడుకోరు. తల్లిదండ్రులు పనులలో పడి అర్ధ రాత్రులు వరకు మేలుకుని ఉండటంతో పిల్లలు కూడా వారినే అనుకరిస్తారు. అందుకే పిల్లలకు సరైన నిద్రలేకపోవడం చాలా సమస్యలు తెచ్చి పెడుతుందని పిల్లల ఆరోగ్య నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పెద్దలు చేస్తున్న పనులలో పిల్లలు అడ్డు వస్తున్నారనో, అల్లరి చేస్తున్నారనో, వారిని కనిపెట్టుకుని ఉండటం కష్టమవుతోందనో ఇలా బోలెడు కారణాలు ఉన్నాయి. దీంతో తల్లిదండ్రులు చేస్తున్న పని మొబైల్స్ పిల్లల చేతికి ఇవ్వడం. మొబైల్స్‌లో ఏ కార్టూన్ ఛానెల్ నో ఓపెన్ చేసి వారి చేతిలో పెట్టేసి పెద్దవాళ్ళు వారి మానాన వారు పనులు చేసుకుంటూ ఉంటారు. అయితే పెద్దలు గమనించాల్సిన విషయం ఒకటుంది. పిల్లలు తమ జీవితంలోకి వస్తున్నారని తెలిసినప్పటి నుండే వారికంటూ సమయాన్ని ఇవ్వగలిగేలా ప్లాన్ చేసుకోవాలి. అప్పుడే పిల్లల విషయంలో పెద్దలు న్యాయం చేసినట్టు అవుతుంది. పిల్లల విషయంలో పెద్దవాళ్ళు తీసుకోవలసిన జాగ్రత్తల్లో వారి ఆహారం, నిద్ర చాలా ముఖ్యమైనవి. పిల్లలకు తిండి, పెద్ద తప్పు చేసినట్టే. ఇన్స్టంట్ ఫుడ్స్ పిల్లలకు అసలు ఇవ్వకూడదు. పిల్లలకు పొరపాటున ఆ తిండి అలవాటు అయిపోతే ఇక వారిని సాధారణ ఆహారం వైపుకు తీసుకురావడం చాలా కష్టమవుతుంది. అందుకే పిల్లలకు ఎప్పుడూ ఆరోగ్యకరమైన, పోషకాలు ఉండే తాజా ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలి. ఇక నిద్ర విషయానికి వస్తే ఇప్పటికాలం భార్యాభర్తలకు ఎన్ని పనులున్నా ఎవరో ఒకరు రాత్రి తొమ్మిది గంటలలోపు పిల్లలతో కలసి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. పెద్దవాళ్ళు పక్కన ఉంటే పిల్లలు తొందరగా నిద్రపోతారు. అలాగే పిల్లలకు చిన్న చిన్న నీతి కథలు చెబుతూ నిద్రపుచ్చవచ్చు. అదే వారిలో నైతిక వ్యక్తిత్వానికి బీజమవుతుంది.

## మాల్వాన్‌లో చారిత్రక కట్టడాలు..



సాహస క్రీడలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ వేసే ప్రతి అడుగూ సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తుందనడంలో ఆశ్చర్యం లేదు. అరేబియా సముద్ర నడిబొడ్డున ఉన్న సింధుదుర్గ్ కోట మహారాష్ట్ర పర్యటకానికే మచ్చుతునగా నిలుస్తుంది. ఈ కోట మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా, మాల్వాన్ తాలూకా, తర్కర్లిలో నిత్యం సందర్శకులకు ఆహ్వానం పలుకుతోంది. నడిసంద్రంలో ఉన్న ఈ కోట ఛత్రపతి శివాజీ ఇందుల్కర్ పర్యవేక్షణలో నిర్మించారు. సముద్రపు అలల తాకిడికి కోటగోడలు దెబ్బతినకుండా ప్రత్యేకమైన నిర్మాణ శైలి అదనపు ఆకర్షణగా నిలుస్తుంది. సింధుదుర్గ్ కోట మొత్తంగా ఐదు ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మితమై ఉంది. మాల్వాన్ నుంచి కోటను చేరుకునేందుకు యాభై నుంచి డెబ్భై రూపాయిలు చెల్లించి జెట్టీలో వెళ్లాల్సి ఉంటుంది. ఒకేసారి ఇరవై మంది వరకూ వెళ్లేలా ఇక్కడ జెట్టీలు అందుబాటులో ఉంటాయి. ఈ రాజ కోటలో హనుమాన్, జరిమారి, భవానీ దేవాలయాలు పర్యాటకులకు ప్రధానమైన ఆర్షణగా చెప్పొచ్చు. సింధుదుర్గ్ మహారాష్ట్ర అత్యంత ముఖ్యమైన సముద్రతీరపు కోటలలో ఒకటి. ఇక్కడి సముద్రపు అలలు చూసేందుకు గంభీరంగా ఉన్నప్పటికీ దగ్గరకు వెళితే మాత్రం చాలా ప్రశాంతంగా కనిపిస్తుంది.

ఈ కోట 42 బురుజులతో ఓ విచిత్రమైన కోట గోడతో నిర్మించారు. ఈ కోట నిర్మాణానికి 73 వేల కిలోల ఇనుము వాడినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. కోట నిర్మాణ శైలి అలనాటి రాచరికపు ఆనవాళ్లకు నిదర్శనంగా నిలుస్తుంది. ఎగసిపడే అలలు కోట గోడలను తాకుంటే వచ్చే శబ్దం ఎంతో వినసొంపుగా ఉంటుంది. వంపులు తిరిగే ఇక్కడి రాతి నిర్మాణాలు నిత్యం సెల్ఫీలకు పనిచెబుతాయి. సముద్రపు పిల్లగాలులు కేరింతలు కొట్టే పర్యాటకులను మరో ప్రపంచపు అంచుకు తీసుకువెళ్లే అనుభూతిని కలిగిస్తాయి. ఆకట్టుకునే స్కూబా డైవింగ్..: ఈ అద్భుతమైన సింధుదుర్గ్ సముద్రంలో స్కూబా డైవింగ్ మరో ప్రత్యేకత. ఇక్కడికి వచ్చే పర్యాటకులను ఆహ్లాదపరచేందుకు కొన్ని సాహస క్రీడలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక్కడి స్కూబా డైవింగ్‌తో చారిత్రక ప్రదేశపు అడుగుభాగాన సరికొత్త అన్వేషణకు ప్రయాణం చేసే అనుభూతి కలుగుతుంది. ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్కూబా డైవింగ్ నిపుణులు నిత్యం ఇక్కడి సాహస క్రీడలను పర్యవేక్షిస్తూ ఉంటారు. దీంతోపాటు చాలా రకాల వాటర్ స్పోర్ట్స్ ఆడవచ్చు. అందుకే ఈ పర్యటనకు వచ్చే సందర్శకులు సింధుదుర్గ్ సముద్రంలోపల సముద్రపు లోతు కాదు, ఆకాశపు అంచులు చూసి రావచ్చు అనేలా ఫీలవుతుంటారు.

## నైట్ డ్యూటీ చేస్తున్నారా..?

ప్రస్తుత కాలంలో అయితే మారిపోతున్న జీవన శైలి, పనివేళలు నిత్యకృత్యమయ్యాయి. నేటి కార్పొరేట్ యుగంలో ఉద్యోగులు పని చేసేందుకు రాత్రింబవళ్లు చాలా రకాలుగా కష్టపడుతున్నారు. పోటీ ఇంకా అలాగే డిమాండ్ కారణంగా సంస్థలు నిరంతరం కూడా 24 గంటలు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.వారి టార్గెట్ ను రీచ్ అవ్వడానికి, పనిని పూర్తి చేసేందుకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడుతున్నారు. షిఫ్ట్ ల విధానం అందుబాటులోకి వచ్చాక పనిచేసే



విధానం కూడా మారిపోయింది. ఉద్యోగులు నైట్ షిఫ్ట్ చేయాల్సిన పరిస్థితులూ ఏర్పడ్డాయి. అయితే ఈ షిఫ్టుల్లో ఎక్కువ కాలం పనిచేస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ స్టెరాయిడ్స్, మందుల ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందని న్యూరోసైకియాట్రిస్ట్ డాక్టర్ సంజయ్ చుగ్ హెచ్చరించారు. నైట్ షిఫ్టులలో పని చేస్తున్నప్పుడు, షిఫ్టులు మారుతున్నప్పుడు శరీరం లోపల న్యూరోకెమికల్, హార్మోన్లలో మార్పులు జరుగుతాయని చెప్పారు.పగటిపూట నిద్రపోవడానికి, రాత్రి మేల్కొని ఉండటానికి శరీరాన్ని సిద్ధం చేసుకోవాలి. శరీరం సహకరిస్తే పర్వాలేదు కానీ ఇబ్బందులు ఎదురైతే మాత్రం తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బ్రిటీష్ మెడికల్ జర్నల్‌లో 2012లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం నైట్ షిఫ్ట్‌లో పని చేయడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం ఏడు శాతం పెరుగుతుందని నిర్ధారించారు. నిద్ర అలవాట్లలో మార్పులు రక్తపోటు, రక్త ప్రసరణను ప్రభావితం చేస్తాయని పరిశోధకులు భావిస్తున్నారు. రాత్రి షిఫ్ట్‌లో పనిచేయడం మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. నైట్ షిఫ్ట్‌లో పనిచేసేటప్పుడు డిప్రెషన్, మూడ్ డిజార్డర్స్ ముప్పు పెరుగుతుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి.రాత్రి షిఫ్టుల్లో పనిచేయడం వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. నిద్ర అనారోగ్యాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడిని నియంత్రిస్తుంది. శరీరంలో సంభవించే ఇతర శారీరక మార్పులు ఒత్తిడితో ముడిపడి ఉంటాయి. కంటినిండా సరైన నిద్ర లేకపోతే అనారోగ్య సమస్యలు తప్పవు. నైట్ షిఫ్ట్ ఉద్యోగులు నిద్ర లేకపోవడం వల్ల మద్యం సేవించడానికి అలవాటవుతారు. రాత్రంతా పని చేసుకుని, ఉదయం ఇంటికి వెళ్లగానే నిద్రపోవడానికి అనేక అడ్డంకులు ఏర్పడతాయి.కాబట్టి అలాంటి ఉద్యోగాలు ఉంటే ఖచ్చితంగా మానేయండి. లేకుంటే ఖచ్చితంగా అనారోగ్యానికి గురి అవుతారు.

## నేల కొరిగిన కరెంటు స్థంభాలు, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు



**జనగామ జూలై 27 (ప్రజామంటలు)**
వర్షం కారణంగా జనగామ పట్టణం నుంచి పొంగిపొర్లుతున్న నాలాల నీటి ప్రభావం చేత జనగామ కలెక్టరేట్ క్యాంపస్ సమీపంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ కోసం సరఫరా చేసే 33 కెవి లైన్ 11 మీటర్ల కరెంటు స్థంభాలు వరద తాకిడి వలన నేలకొరిగాయి. ఈ సమాచారం తెలుసుకుని జనగామ జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు తంగెళ్ళ వేణుమాధవ్, జనగామ జిల్లా సూపరింటెండెంట్, డివిజనల్ ఇంజనీర్ ఎం. లక్ష్మీ నారాయణరెడ్డి, జనగామ సబ్ డివిజన్ అధికారి వేణుగోపాల్ ఆదేశానుసారంతో జనగామ పట్టణంలో ఏఈ పి. శంకర్, ఆర్. మధు సారధ్యంలో యుద్ధ ప్రాతిపదికన ముమ్మరంగా చర్యలు చేపట్టారు. సుమారు ఒక రోజంతా చేయవలసిన పనిని కేవలం రెండు గంటల సమయంలోనే ఎస్. రవిందర్, ఎస్.ఎల్.ఐ లైన్ ఇన్సిపెక్టర్, రాంబాబు, హనుము, లైన్మెన్ స్యామిదాస్, బాలు, రమేష్, తిరుమల రెడ్డి, బాలరాజ్, వీరేశం, అశోక్, విశ్వనాథ్, ఆపరేటర్ సురేష్ తదితరులు కలిసికట్టుగా విజయవంతంగా పూర్తి చేశారు.

## బీహార్ రాష్ట్రానికి చెందిన రామంతీదేవికి కడుపు నొప్పి, రక్తస్రావం కాగా ఆదుకున్న ఎంసిహెచ్



**జనగామ జూలై 27 (ప్రజామంటలు):**
జనగామ రైల్వే మాస్టర్ రైల్వే ఇన్స్పెక్టర్ రైల్వే టిసిలు, ఆరు నెలల గర్భిణీ స్త్రీకి విపరీతమైన కడుపు నొప్పి రక్తస్రావంతో బీహార్ రాష్ట్రానికి చెందిన రామంతీదేవి భర్త పేరు సేవ పార్టన్ జహ్నాబాద్ బీహార్ దనాపూర్ ట్రైన్ అనే ఆపి పేషంటును జనగామ మాతా శిశు ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. అంబులెన్స్ కావాలని ఫోన్ చేసిన వెంటనే హాస్పిటల్ అంబులెన్స్ ని సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర రాజు అక్కున చేర్చుకున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉందని సుగుణాకర్ రాజు తెలిపారు. డాక్టర్లకు రామంతీదేవి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్కతుర్తి లో నీట మునిగిన సబ్ స్టేషన్



**ఎల్కతుర్తి జులై 27 (ప్రజామంటలు)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నీట మునిగిన సబ్ స్టేషన్ విధులకు రావడానికి ఇబ్బంది పడ్డ విద్యుత్తు శాఖ సిబ్బంది సబ్ స్టేషన్ చుట్టూ చెరువుల తలపిస్తున్న నీరు ఇకనైనా సబ్ స్టేషన్ ఆవరణంలోకి నీరు రాకుండా గవర్నమెంట్ జాగ్రత్తలు తీసుకోవాలని ఇరువైపులా రెండు వెంచర్లు చేయబట్టి ఇలాంటి ఇబ్బందులు చాలా ఎదుర్కొంటున్నారు ఇకనైనా నీరు వెళ్లే దారిని మూయకుండా బయటికి వెళ్లడానికి జాగ్రత్తలు తీసుకోవడం వలన ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండును ఇకనైనా ముందు జాగ్రత్తగా ఇలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని ఎల్కతుర్తి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కోరుట్లలో గోడ కూలి మహిళ మృతి



**కోరుట్ల టౌన్ జులై 27 (ప్రజామంటలు)**
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రమాదవశాత్తు బాత్రూం గోడ కూలి మహిళ మృతి చెందిన సంఘటన కోరుట్ల పట్టణంలో జరిగింది. వివరాల్లోకి వెళితే ఎస్.ఐ. కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని జవహర్ రోడ్డు కు చెందిన బోస్కరి విజేత (29) స్నానం చేయడానికి బాత్రూం కు వెళ్ళింది. వర్షాల కారణంగా గోడ తడిసి ఉండడం, అది చాలా కాలం క్రితం నిర్మించినది కావడం వల్ల గోడ కూలి విజేత పై పడడం వల్ల ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమె కుటుంబ సభ్యులు వేంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. కానీ అప్పటికే విజేత ప్రాణాలు కోల్పోయింది. భర్త కాశీరామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలి



**భీమదేవరపల్లి జూలై 28 (ప్రజామంటలు)**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వంగర వైద్య సిబ్బంది కొప్పూర్ గ్రామ ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం గ్రామ సర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలతో వచ్చే కొత్త నీరుతో అతిసార ప్రబలే ప్రమాదముందని అన్నారు. గ్రామాల్లో వ్యాధులకు గురయ్యే ప్రజలు జాగ్రత్తలు తీసుకవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, రోజూ స్వచ్ఛమైన నీటినే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూప, రాణి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలు జలమయం

### - సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల జులై 27 (ప్రజామంటలు)**
జగిత్యాల పట్టణంలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా లోతట్టు ప్రాంతాలను, పలు వార్డులను స్థానిక నాయకులు, అధికారులతో సందర్శించి ప్రజలతో మాట్లాడి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ డా. నరేష్, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.



హుజురాబాద్ శివారులోని గుండ్ల చెరువు జూపాక గ్రామం లోని పెద్ద చెరువుకు మత్తడి తెగడంతో రిపేరు

## జగిత్యాల కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం



**జగిత్యాల జూలై 27 (ప్రజామంటలు)**
జగిత్యాల జిల్లాలో భారీ వర్షాల వలన ప్రజలకు ఏమైనా సమాచారం, తక్షణ సహాయం కోసం కంట్రోల్ రూం నెంబర్ 08724 -222557 ను సంప్రదించి తెలియజేయ వచ్చని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



భీమదేవరపల్లి మండలం మాణిక్యపురి గ్రామంలో పెద్ద చెరువు నిండడంతో ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టిన తహసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, గ్రామ సర్పంచ్ వేల్పుల రవీందర్, ఎంపీటీసీ గోపీశర్మ, ఏపీవో కుమారస్వామి తదితరులు.



మాజీ టిపిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసిన టిపిసిసి ప్రచార కమిటీ కో-కన్వీనర్, మాజీ ఎం.పి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



కోరుట్ల మండలం నాగులపేట నాగులమ్మ దేవాలయం వర్షపు నీటితో నిండి పోయి విద్యుత్ స్తంభం ఒక వైపు ఒరిగిన దృశ్యం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎల్లమ్మ చెరువు మత్తడిని పరిశీలించిన ఎసిపి వాసాల సతీష్





**హుస్నాబాద్ జులై 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మత్తడిని పరిశీలించి సూచనలు చేసిన ఎసిపి వాసాల సతీష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాత్రిళ్ళ కురుసిన భారీ వర్షాల కారణంగా వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపం లోకి వెళ్లవద్దని, ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రావద్దని కోరుతున్నాం. అలాగే రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్స్ ను అలర్ట్ చేయడం జరిగిందిని తెలిపారు. వీరితో పాటు సి.ఐ. కిరణ్, ఎస్.ఐ. మహేష్ పోలిస్ సిబ్బంది ఉన్నారు.

## పూర్తిస్థాయిలో నిండిన ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టులు

### - గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ భాస్కర్




**జగిత్యాల జులై 27 (ప్రజామంటలు)**
మహారాష్ట్ర లో మరియు ఉత్తర తెలంగాణాలో అతిభారీ వర్ష సూచన కారణంగా ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్ట్ ఎగువ పరివాహక ప్రాంతాలైన ఏక్షణంలోనైనా ప్రాజెక్ట్ ల వరద గేట్లు ఎత్తి, గోదావరి నదిలోకి నీళ్ల వదిలే అవకాశం ఉన్నది. కావున గోదావరి నది పరివాహక ప్రాంత మండలాలైన ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, రాయికల్, బీర్పూర్ ధర్మపురి, వెల్గటూర్ నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. నదీ పరివాహక ప్రాంతంలోకి పశువులు గాని, గొర్రెలు మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రె కాపరులు మరియు రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండవలెనని కోరారు. అలాగే మిగతా ప్రాంత ప్రజలు కూడ భారీవర్షాలు దృష్ట్యా అవసరమైతే తప్ప బయటకి రాకూడదని సూచించారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కి కాల్ చేసి సహాయం పొందవలసిందిగా ఎస్పీ సూచించారు.

## నీటి లభ్యత తక్కువ.. సేద్యం ఎక్కువ

ఆదిలాబాద్: మైదాన ప్రాంతాలకంటే ఎత్తులో ఉన్న నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్, నర్సాపూర్(జి) మండలాల్లోని గుట్టమీది గ్రామాల్లో నీటి లభ్యత తక్కువ. కేవలం వర్షాధారంగానే అన్నదాతలు అధిక పోషక విలువలున్న నల్లరేగడి భూముల్లో పత్తి, సోయ పంటల దిగుబడితో గతంలో ఏడాదిపాటుగా జీవించేవారు. గతంలో మంచు ఆధారంగానే శనగ పంటను సాగు చేసేవారు. జలవనరుల కోసం కొందరు రైతులు బోరుబావులను తవ్వించేందుకు భగీరథ ప్రయత్నం చేసి దాదాపు 300 నుంచి 400 అడుగుల లోతు ఎక్కడో ఒక బోరుబావిలో నీరు రావడంతో వాటినే పొదుపుగా ఉపయోగిస్తూ, ప్రస్తుతం ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారు. మైదానప్రాంతాలతో పోలిస్తే చాలా తక్కువ బోరు బావులు ఉన్నప్పటికీ ఉన్న నీటిని వృథా చేయకుండా అన్నదాతలు ఆదర్శంగా నిలుస్తున్నారు. నర్సాపూర్(జి) మండలంలోని అంజనీతండా, సాయినగర్ తండా, బూర్గుపల్లి(జి) తదితర గ్రామాల్లోని రైతులు నిత్యం కూరగాయల సాగుతో లాభాలు ఆర్జిస్తున్నారు.

## రూ. 78 కోట్ల పనులు.. అక్కడక్కడా తప్పని పాట్లు

ఆదిలాబాద్ :ఆదిలాబాద్ బల్దియా పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తయ్యాయి. గతంతో పోల్చుకుంటే పట్టణంలో పరిస్థితులు మెరుగుపడ్డాయి. మూడేళ్లలో రూ.78.14 కోట్ల విలువైన పనులు జరిగాయి. ఇందులో కూడళ్ల అభివృద్ధి, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మురుగు కాలువలు, శ్మశాన వాటికలు, కల్వర్టుల నిర్మాణం, పా ర్కులు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు, హరితహారం ఇతరత్రా 231 పనులు పూర్తి కాగా మరో 49 పనులు వివిధ దశలలో ఉన్నాయి. విలీన ప్రాంతంలో అనేక సమస్యలుండగా ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదనే



అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పనులు పూర్తయినా సకాలంలో బిల్లుల రాక గుత్తేదారులు వేచి చూడాల్సి రావడంతో మిగతా అభివృద్ధి పనులపై ప్రభావం పడింది. దీంతో దాదాపు రూ.21.73 కోట్ల విలువైన 85 పనులకు సంబంధించి గుత్తేదార్లు ముందుకు రాకపోవడం, స్థల సమస్యలు ఇతరత్రా కారణాలతో నిలిచిపోయాయి. పట్టణాభివృద్ధికి ఎస్‌డీఎఫ్ కింద మరో రూ.75 కోట్లకు ఎమ్మెల్యే జోగు రామన్న సీఎం కేసీఆర్‌కు విన్నవించిన విషయం తెలిసిందే. బల్దియా అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వ ఆమోదానికి పంపారు. ప్రస్తుతం ఆ దస్త్రం ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వద్ద పెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం ఆ నిధులపైనే బల్దియా పాలకవర్గం ఆశ పెట్టుకుంది. అవి మంజూరైతే రాబోయే రెండేళ్లలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టవచ్చనే భావనలో ఉంది. మూడేళ్లలో ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులు తుదిదశకు చేరుకోగా ప్రధాన రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం పూర్తయ్యాయి. విలీన ప్రాంతం 13 వార్డుల్లో విస్తరించగా మౌలిక వసతుల కల్పన విషయంలో పాత 36 వార్డుల కంటే కొంత వెనుకబడే ఉన్నాయి. అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికార పక్ష సభ్యుల వార్డుల్లోనే ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యుల వార్డుల్లో పనులపై దృష్టి పెట్టడం లేదని విమర్శలున్నాయి.

## వీడని గ్రహణం.. పూర్తికాని నిర్మాణం



ఆదిలాబాద్: కుంటాల మండలంలోని పెంచికల్‌పాడ్, లింబా(కె) గ్రామాల్లో 35 ఇళ్లనిర్మాణాలు నాలుగేళ్ల కిందట ప్రారంభించినా.. ఇంత వరకు పూర్తి చేయలేదు. ఇందులో కొన్ని నిర్మాణాలు పిల్లర్ల స్థాయిలోనే ఉండగా మరికొన్ని స్లాబ్ దశలో నిలిచిపోయాయి. బిల్లుల మంజూరులో జాప్యం కారణంగానే ఇక్కడ పనులు నిలిచి పోయాయని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు పర్యవేక్షించక పోవడంతో నిర్మాణ పనుల్లో గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంలో 2018లో 30 ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించి రెండేళ్ల కిందట పూర్తిచేశారు. ఇక్కడ లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉంది. అర్హులను ఎంపిక చేయడం లేదని వివిధ గ్రామసభల్లో ఆశావహులు అధికారులను నిలదీశారు. దీంతో ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు నిర్మించినా పంపిణీ జరగక అలాగే ఉన్నాయి. సమస్యను తీర్చేందుకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మరో 30 ఇళ్లను మంజూరు చేయడంతో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. నూతనంగా నిర్మిస్తున్న రెండు పడక గదుల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో నిర్మించిన ఇళ్లకు ఇటీవల మరమ్మతులు చేపట్టారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టినా.. అధికారుల నిర్లక్ష్యం, గుత్తేదారుల అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యం పూర్తికావడం లేదు. జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచి ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించి ఏళ్లు గడిచినా.. ఇంకా పనులు పూర్తికాలేదు. గృహనిర్మాణ వస్తువుల ధరలు పెరగడం, నిర్మాణాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోవడం లేదంటూ నిర్మాణాల్లో నాణ్యత పాటించకుండా గుత్తేదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

## అధికారుల పొరపాటు.. అర్హులకు గ్రహపాటు!

కాగజ్‌నగర్ ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమకు ప్రభుత్వ ఆసరా అందుతుందన్న ఆనందం అంతలోనే ఆవిరైంది. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ మంజూరుకు నోచుకోకపోవడమే దీనికి కారణం. కొన్నేళ్లుగా మంజూరైన పింఛను అర్థాంతరంగా ఆగిపోయింది. పలుమార్లు దరఖాస్తు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు తమ పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయక పోవడంతోనే తమకు ఆసరా పింఛన్ల మంజూరు కావడం లేదని పలువురు అర్హులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛను పొందేందుకు వయసును 57 ఏళ్లకు తగ్గిస్తూ అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తూ గుర్తింపు కార్డులను అందజేశారు అధికారులు. కానీ జిల్లాలో చాలామందికి డబ్బులు విడుదల కావడం లేదు. ఆ సమస్య ఎలా పరిష్కరించుకోవాలో తెలియక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ నెల 12వ తేదీన కాగజ్‌నగర్ పురపాలికలో కంటి వెలుగు కార్యక్రమం, పురపాలిక బడ్జెట్ సమావేశానికి జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్, జిల్లా అదనపు పాలనాధికారి చాహత్‌బాజ్‌పాయ్ హాజరు కాగా.. ఆ సమావేశంలో కౌన్సిలర్ సునీల్ పట్టణంలోని అర్హులకు పింఛన్లు మంజూరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వినతిపత్రం సమర్పించారు.



# పన్నులు చెల్లిస్తున్నా.. ప్రగతి జాడేది?

సంగారెడ్డి:జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం శరవేగంగా విస్తరిస్తోంది. పోతిరెడ్డిపల్లి, చింతల్‌పల్లి పంచాయతీలతో పాటు మల్కాపూర్‌లోని కొంత భాగాన్ని నాలుగేళ్ల క్రితం పురపాలికలో విలీనం చేశారు. పట్టణ పరిధి మరింత విస్తరించడంతో శివారు కాలనీలు పెరిగాయి. రోడ్లు, మురుగు కాలువలు.. తదితర అభివృద్ధి పనులు చేపట్టక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నిధులు లేకపోవడం వల్లే తాము అభివృద్ధి చేయలేకపోయామని పలువురు కౌన్సిలర్లు చెబుతున్నారు. ఈ ఏడాది సంగారెడ్డి పురపాలికకు రూ.50 కోట్ల ప్రత్యేక నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ సంగారెడ్డి పురపాలికకు ఇటీవల రూ.50 కోట్ల నిధులు ప్రకటించారు. వీటికి సంబంధించిన పనులు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయి. శివారు, కొత్త కాలనీలకు ఈ నిధులను ప్రాధాన్యతా ప్రకారం కేటాయించి.. రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. ఈ కాలనీల ప్రజలు ప్రత్యేక నిధులపైనే ఆశలు పెట్టుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరుతున్నారు. సంగారెడ్డి పురపాలిక పరిధిలోని శివారు కాలనీల్లో అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదు. పోతిరెడ్డిపల్లి పరిధిలోని శిల్పా వెంచర్, బ్యాంక్ కాలనీ, వివేకానంద నగర్, ఆర్టీసీ కాలనీల్లో రోడ్లు, మురుగు కాలువలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మల్కాపూర్ నుంచి పురపాలికలో విలీనమైన ఎంఆర్ఎఫ్ కాలనీ, చెన్న కేశవనగర్, గీతా నగర్‌లలో సీసీ



రోడ్లు లేవు. పట్టణ పరిధిలోని ద్వారకానగర్, ఓడీఎఫ్ కాలనీ, మధురానగర్, ఆదిత్యనగర్, నాల్గో తరగతి ఉద్యోగుల కాలనీ, సాయికృషి నగర్, బాలాజీ నగర్‌లో మట్టి రోడ్లే దిక్కు. ఇళ్ల ముందు మురుగు నిలుస్తోంది. రోడ్లపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. పాలనాధికారి కార్యాలయం నుంచి బైపాస్ రహదారికి వెళ్లే ప్రధాన రోడ్డుకు సగం వరకే బీటీ వేశారు. మిగతా సగం గుంతలమయంగా మారింది. బైపాస్ రహదారి నుంచి ఓడీఎఫ్ కాలనీ మీదుగా మల్కాపూర్‌కు వెళ్లే మరో దారి అధ్వానంగా మారింది. నిధులు కేటాయించినట్లు అధికారులు చెబుతున్నా.. పనులు ప్రారంభం కాలేదు. ఆయా కాలనీల నుంచి రూ.కోట్లలో ఇంటి పన్నులు వసూలు అవుతున్నాయి. అభివృద్ధికి కేటాయించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వారు కాలనీల్లో సమస్యలున్నాయి. ప్రత్యేక నిధులతో అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. ప్రాధాన్యం ప్రకారం దశల వారీగా ఈ కాలనీల్లో రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తాం.

# పదోన్నతుల జాబితా తయారీలో జాప్యం



కరీంనగర్ : జిల్లాలో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు, పదోన్నతులకు సీనియారిటీ జాబితాలు ప్రకటించడంలో ఆలస్యమవుతోంది. స్పౌజ్ కేటగిరీ కింద ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌ను జిల్లా విద్యాశాఖ చేపట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది. బోధకులతో సాయంత్రం డీఈవో కార్యాలయం సందడిగా మారింది. స్పౌజ్ కేటగిరీ కింద జిల్లాకు బదిలీపై వచ్చిన వారికి జిల్లా విద్యాశాఖ కౌన్సెలింగ్‌ను నిర్వహించింది. 60 మంది రాగా వారిలో ఒకరు విరమించుకోవడంతో 59 మంది జిల్లాకు వస్తున్నారు. వారు పని చేసిన పాఠశాలల నుంచి రావడానికి సమయం తీసుకోవడంతో విద్యాశాఖ వారికి సాయంత్రం కౌన్సెలింగ్ ఏర్పాటు చేసింది. జిల్లా పాలనాధికారి ఆమోదంతో వారికి నియామక ఉత్తర్వులు అందిస్తున్నారు. పాఠశాలల్లో ఎన్‌సీసీ అధికారులుగా పనిచేస్తున్న వారికి, ఆ పోస్టులో ప్రస్తుతం పని చేస్తూ మరో పాఠశాలలో వేతనాలు పొందుతున్న లీన్ పోస్టుల వారికి మాన్యువల్‌గా జిల్లా విద్యాశాఖ బదిలీలను పూర్తి చేసింది. మొత్తం 8 మందిని కౌన్సెలింగ్‌కు పిలిచి ఎన్‌సీసీ అధికారుల పోస్టులు గల పాఠశాలలకు వారిని బదిలీ చేశారు. గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టుల పదోన్నతులకు అర్హులైన జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ల సీనియారిటీ వివరాలను జిల్లా విద్యాశాఖ సిద్ధం చేసింది. తప్పుడు దొర్లకుండా జాబితా తయారీకి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ కమిటీ వేసింది. ప్రభుత్వ యాజమాన్యం పరిధిలోని 34 మంది, స్థానిక సంస్థల పరిధిలోని 248 మంది స్కూల్ అసిస్టెంట్ల సీనియారిటీ జాబితాను ఆర్జేడీకి పంపించారు. జిల్లాలో బదిలీలు, పదోన్నతులకు ఇప్పటి వరకు ఉపాధ్యాయులు అంచనా వేసుకున్న పోస్టుల సంఖ్య తగ్గనుంది. స్పౌజ్ కేటగిరీ కింద 59 మంది బదిలీపై జిల్లాకు రావడం ఇందుకు కారణం. నాలుగైదు రోజులుగా విద్యాశాఖ ఖాళీలు, పదోన్నతుల ప్రక్రియను తుది దశకు తీసుకొచ్చింది. సకాలంలో వాటిని ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకు సిద్ధమవుతుండగా స్పౌజ్ కేటగిరీల బదిలీలను ప్రభుత్వం కల్పించడంతో జాబితాల వెల్లడికి ప్రతిబంధకమైంది. పోస్టుల ఖాళీలు తగ్గనున్నాయి. పదోన్నతుల్లోనూ కొంత ప్రభావం చూపనుంది. ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సిన సీనియారిటీ, ఖాళీల జాబితాల్లో మార్పులు చేయాల్సి రావడంతో వాటి వెల్లడికి సమయం తీసుకుంటుంది. ఓ వైపు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కాగా, మరో వైపు పలుకుబడితో ఒకరు జిల్లాకు బదిలీపై వచ్చారు. సచివాలయం నుంచి పొందిన ఉత్తర్వుతో ఇక్కడి పాఠశాలలో చేటరేందుకు హాజరయ్యారు. ఇటీవల మరొకరు కూడా పక్క జిల్లా నుంచి ఇక్కడకు ఇలానే బదిలీ ఉత్తర్వులను తెచ్చుకున్నట్లు సమాచారం.

# వ్యవసాయంలో మేటి.. చదువులో వెనుకబడి..!

కొత్తగూడెం:చిరుధాన్యాలు, వాణిజ్యపంటల ఉత్పత్తుల్లో భద్రాద్రి, ఖమ్మం జిల్లాలు అగ్రభాగాన నిలుస్తున్నాయ్.. పదోతరగతి చదవకుండానే బడి మానేస్తున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది భద్రాద్రి జిల్లాకు చెందినవారు ఉండటమే విచారకరం. పరిపాలన, జనాభా, మౌలిక సదుపా యాలు, ఆర్థిక వ్యవస్థ, రైతుబంధు, రైతుబీమా, ఆరోగ్యం, గ్రామీణ తాగునీరు, పారిశుద్ధ్యం, పట్టణ, పల్లెప్రగతి, సామాజిక భద్రత వంటి అంశాల్లో రాష్ట్ర సగటుకు అటూఇటూ ఉభయ జిల్లాల అడుగులు పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర గణాంకాల సంక్షిప్త నివేదిక స్పష్టం చేస్తోం ది. నివేదికలోని కొన్ని అంశాలపై ఉన్నత పాఠశాల స్థాయిలో భద్రాద్రిలో 14-15 ఏళ్ల పిల్లలు 37,900 మందికి 28,080(74%) మంది మాత్రమే 9, 10వ తరగతుల్లోకి చేరుతున్నారు. ఖమ్మం జిల్లాలో 14-15 ఏళ్ల పిల్లలు 49,683 మందికి 37,333(75%) మంది 9, 10వ తరగతుల్లోకి ప్రవేశిస్తున్నారు. ఇంటర్ స్థాయిలో విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిలో భద్రాద్రి, ఖమ్మం జిల్లాలు వెనుకబడ్డాయి. భద్రాద్రిలో 43%, ఖమ్మంలో 41% ఉపాధ్యాయులు లేరు. బాల్యవివాహాలు, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించకపోవటం, చెడు స్నేహాలు, వ్యసనాలకు అలవాటు పడటం, పేదరికం, దీర్ఘకాలిక వ్యాధులు, సమీపంలో ఉన్నత పాఠశాలలు లేకపోవటం వల్ల బాలబాలికలు బడి మానేస్తున్నారని విద్యానిపుణులు చెబుతున్నారు. భద్రాద్రిలో సుమారు 17 (రాష్ట్ర సగటు- రాష్ట్ర సగటు 12.29) శాతం మంది తొమ్మిది, పదోతరగతిలోకి ప్రవేశించకుండానే చదువులు మానేస్తుండటం



గమనార్హం. 2020-21 లెక్కల ప్రకారం.. చిరుధాన్యాలు (జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న, కొర్ర తదితరాలు) ఉత్పత్తిలో ఖమ్మం జిల్లా 15 శాతంతో అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో ఎండు మిర్చి ఉత్పత్తి 5.37 లక్షల టన్నులు. 1/3వ వంతు ఖమ్మం(32.4%) జిల్లాలో పండుతోంది. రాష్ట్రంలో 9.89 లక్షల టన్నుల నూనెగింజలు (వేరుసెనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆవాలు, కుసుమలు, సోయాబీన్, పామోలిన్, ఆముదం) ఉత్పత్తి జరుగుతోంది. ఇందులో భద్రాద్రి జిల్లాలో అధికంగా 33.6 శాతం పండిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్‌పామ్ ఉత్పత్తి 4.12 లక్షల టన్నులు. వీటిలో 80% వాటా భద్రాద్రి జిల్లాదే. ఇక్కడి నేలలు చిరుధాన్యాలు, ఆహార, వాణిజ్యపంటలకు అనుకూలమైనవి కావటమే ఇందుకు కారణమని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

# సదర్‌మాట్ బ్యారేజీపైనే ఆశలు!



మల్లాపూర్ : గోదావరి నదిలో వృథాగా పోతున్న జలాలను బీడు భూములకు తరలించాలన్న ఉద్దేశంతో నిర్మించ తలపెట్టిన సదర్‌మాట్ బ్యారేజీ పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. దీంతో పాటు గంగనాల ప్రాజెక్టు కాలువలకు రీడిజైనింగ్ పనులు చేపడితే మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని వేలాది ఎకరాల బీడు భూములకు సాగునీరు అందనుంది. ప్రస్తుతం ఉన్న కాలువలు సామర్థ్యం తక్కువగా ఉండటంతో సాగునీరు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పలు గ్రామాల్లో వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారుతున్నాయి. గత ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో మరమ్మతులు జరుపడానికి అవసరమైన నిధులను మంజూరు చేయకపోవడంతో వేల ఎకరాలు భూములు బీళ్లుగా మారాయి. ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్, నిర్మల్ జిల్లా పొన్కల్ గ్రామాల సరిహద్దులోని గోదావరి నదిపై ఆనకట్ట నిర్మించి గంగనాల ప్రాజెక్టు ద్వారా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని 8 గ్రామాలకు సాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో ఏడు సంవత్సరాల క్రితం రూ.531 కోట్లను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో చేపట్టిన పనులను సకాలంలో గుత్తేదారు పూర్తిచేయకపోవడంతో కొనసాగుతున్నాయి. దీనికి తోడు మొగిలిపేట పెద్దచెరువుకు సాగునీటిని అందించే కాలువలో సిమెంట్ లైనింగ్ చేపట్టకపోవడం, పెద్దచెరువును రిజర్వాయర్‌గా మార్చకపోవడం వంటి పనులతో బీడు భూములకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్, తిమ్మాపూర్ గ్రామాలతో పాటు మల్లాపూర్ మండలంలోని నడికుడ, మొగిలిపేట, సంగెం, శ్రీరాంపూర్, కొత్తదాంరాజుపల్లి, ఒబులాపూర్ గ్రామాల్లోని 4 వేల ఎకరాల భూములకు సాగునీరు రాని పరిస్థితులున్నాయి. సదర్‌మట్ బ్యారేజీ నిర్మాణానికి 2016 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ బ్యారేజీ నిర్మాణం పూర్తయితే 1.58 టీఎంసీల నీరు నిల్వ ఉంటుంది. నిర్మల్ జిల్లాలో 406 ఎకరాలు, జగిత్యాల జిల్లాలో 314 ఎకరాల భూమిని రైతుల నుంచి అధికారులు సేకరించారు. భూసేకరణ కోసం రూ.115 కోట్లను కేటాయించి, రైతులకు పరిహారాన్ని అందజేశారు. 1.58 టీఎంసీల నీటి నిల్వ కోసం గోదావరిపై మొత్తం 55 గేట్లను నిర్మిస్తున్నారు. మొత్తం వ్యయం రూ.531.62 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.316.46 కోట్ల విలువ గల 78 శాతం మేర పనులు పూర్తయ్యాయి. 2.80 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు సుమారు 2.50 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తికాగా, ఇంకా 30 వేల క్యూబిక్ మీటర్ల పనులు జరగాల్సి ఉంది.

# అందని బిల్లులు.. అప్పు చేసి వంటలు

ఎల్లారెడ్డిపేట:ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెట్టే ఏజెన్సీలకు సకాలంలో బిల్లులు అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వంట సామగ్రి కొనుగోలుకు అప్పులు చేయాల్సి వస్తోందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహిళా కార్మికులకు గౌరవ వేతనాన్ని రూ. 3 వేలకు పెంచుతామని సర్కారు ప్రకటించి పది నెలలు అవుతున్నా ఇప్పటి వరకు హామీ నెరవేరలేదు. ఏళ్ల తరబడి పాఠశాలల్లో భోజ నాన్ని వండిపెడుతున్న తమకు గిట్టుబాటు కావడం లేదని, కుటుంబాలు గడవడం కష్టంగా మారుతోందని నిర్వాహకులు వాపోతున్నారు. జిల్లాలో మండల పరిషత్ పాఠశాలలు 339, జిల్లా పరిషత్ పాఠశాలలు 111, కేజీబీవీలు 13, రెసిడెన్షియల్ పాఠశాలలు 18, ఆదర్శ పాఠశాలలు 7, ప్రాథమికోన్నత పాఠశాలలు 39, ఎయిడెడ్ పాఠశాలలు 3, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 78,473 మంది విద్యార్థులు చదువుతుండగా 41,328 మంది విద్యార్థులు ఈ పథకంలో మధ్యాహ్నం పూట భోజనం చేస్తున్నారు. ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు భోజనాన్ని వండిపెడుతున్న కార్మికులకు గతేడాది నవంబరు 22 వరకు బిల్లులు అందగా 9, 10 తరగతుల వారికి సెప్టెంబరు 22 వరకు వచ్చాయి. 6 నుంచి 8 తరగతుల ఏజెన్సీలకు రెండు నెలలు, 9 నుంచి 10 తరగతుల ఏజెన్సీలకు 5 నెలల బిల్లులు రావాల్సి ఉంది. బకాయిలతో కార్మికులకు వంటలు చేయడం భారంగా మారుతోంది. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారంగా నెలకు రూ. 3 వేల గౌరవ వేతనం కోసం వంట కార్మికులు ఆశతో ఎదురుచూస్తున్నారు. సర్కారు హామీని నెరవేర్చితే తమకు ఊరట లభిస్తుందని పేర్కొంటున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించేందుకు 2008 నుంచి వంట కార్మికులకు నెలకు రూ. వెయ్యి చొప్పున ఒక విద్యా సంవత్సరంలో పది నెలలకు గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. జిల్లాలో 478 వంట ఏజెన్సీలు ఉండగా, 863 మంది కార్మికులు పని చేస్తున్నారు. ప్రతి నెలా బిల్లులు



అందక ఇబ్బందులు పడుతున్నారు. ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ. 5.45, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు రూ. 8.17, తొమ్మిది, పదో తరగతులకు రూ. 10.67 చొప్పున చెల్లిస్తున్నారు. గత జూన్ నుంచి గుడ్డు ధరను రూ. 4 నుంచి రూ. 5కు పెంచినా మార్కెట్లో రూ. 6 వరకు ఉండటంతో నిర్వాహకులు నష్టపోతున్నారు. కరోనా కారణంగా నూనె, పప్పుల ధరలు పెరగడంతో తమపై ఆర్థికభారం పడుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడిలో 445 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రోజూ 380 మంది వరకు మధ్యాహ్న భోజనం చేస్తుంటారు. మేము నలుగురం కలిసి పిల్లలకు వండిపెడుతున్నాం. సరకుల ధరలు బాగా పెరిగాయి. నెల నెలా బిల్లులు సక్రమంగా రాకపోవడం వల్ల అప్పులు చేసి, వంట సామగ్రిని కొనుగోలు చేస్తున్నాం. పాత బాకీ చెల్లించడం లేదంటూ కిరాణ దుకాణ యజమానులు సరకులను ఉద్దెర ఇవ్వడం లేదు. ప్రభుత్వం పెంచిన గౌరవ వేతనాన్ని వెంటనే అమలు చేయాలి. క్రమం తప్పకుండా బిల్లులు అందేలా చూడాలి.

# స్వచ్ఛతకు మరో అడుగు

సిరిసిల్ల:2017 జనవరిలో జిల్లాను ఓడీఎఫ్‌గా తర్వాత 2022 డిసెంబరులో ఓడీఎఫ్ ప్లస్ స్థానానికి చేరుకుంది. ఓడీఎఫ్ ప్లస్ ప్లస్‌కు చేరాలంటే గ్రామాల్లోని మరుగుదొడ్ల వినియోగం, నిర్వహణ సక్రమంగా జరగాలి. దీని కోసం ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టీపీ)లు అవసరం. వీటి నిర్మాణానికి రూ.లక్షల్లో నిధులు అవసరం. సిరిసిల్ల పురపాలికలోని ఎఫ్ఎస్‌టీపీని పంచాయతీలకు వినియోగించుకునేలా జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నారు. ఇది విజయవంతమైతే ఎన్ఎఫ్ఎస్ఎస్ఎం (నేషనల్ ఫీకల్ స్లడ్జ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్) పాలసీతో జిల్లాకు ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ జాబితాలో చేరుతుంది. దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్‌లో స్వచ్ఛత కార్యక్రమాలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం ద్రవ వ్యర్థాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ స్థానానికి యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సిరిసిల్ల పురపాలికలో ఈ ప్రక్రియను చేపడుతున్నారు. 2030 నాటికి దేశంలో మెజారిటీ పల్లెలు ఇందులోకి తీసుకొచ్చేందుకు కేంద్రం ఎన్ఎఫ్ఎస్ఎస్ఎం పాలసీని తీసుకొచ్చింది. స్వచ్ఛభారత్‌లో నిర్మించుకున్న మరుగుదొడ్ల నిర్వహణ లేదు. ఒకవేళ వీటిని శుభ్రం చేసుకునే సమయంలో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తున్నారు. ఇలా చేయడం వల్ల అక్కడి ప్రాంతం కలుషితంతోపాటు వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నారు. దీనిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలనేది ఎన్ఎఫ్ఎస్ఎస్ఎం ముఖ్య ఉద్దేశం. జిల్లాలోని పంచాయతీల్లో ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలకు యంత్రాంగం సమాయత్తమవుతోంది. వాస్తవానికి ప్రతి మూడేళ్లకోసారి మరుగుదొడ్ల ట్యాంకులను శుభ్రం చేసుకోవాలి. కానీ ఏళ్ల తరబడి అలానే ఉంచుతున్నారు. 2011 లెక్కల ప్రకారం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1.38 లక్షల గృహాలున్నాయి. వీటిలో 1.07 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. వీటిలో నిర్వహించాల్సినవి సుమారు 40 వేల వరకు ఉంటాయని అంచనా. వీటిపై పూర్తిస్థాయిలో లెక్కలు తీయాల్సి ఉంది.లి సిరిసిల్ల పురపాలికలో 2019 నుంచి ఎఫ్ఎస్‌టీపీ వినియోగంలోకి వచ్చింది. పట్టణంలో ద్రవ వ్యర్థాల సేకరణకు వాహనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేశారు. పురపాలికలో రూ.పది వేలు డిపాజిట్ చేసిన వారికే తరలించేందుకు అనుమతినిచ్చారు. ఇలా నమోదు చేసుకున్న వాహనాలకు వ్యర్థాల తరలింపులో ఒక ట్యాంకుకు రూ.1500లుగా ధర నిర్ణయించారు. దీని కోసం పురపాలికలో ప్రత్యేకంగా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. తొలుత ఆరు వాహనాలు నమోదు చేసుకోగా ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఇదే పద్ధతిని పంచాయతీల్లో అమలు చేసేలా ప్రణాళికలు చేస్తున్నారు. కాకపోతే పంచాయతీల నుంచి సిరిసిల్ల దూరాన్ని బట్టి ధరను నిర్ణయిస్తారు. తర్వాత దశల వారీగా మండలానికి



ఒక ఎఫ్ఎస్‌టీపీని నిర్ణయించేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది. ద్రవ వ్యర్థాల వాహనాల తరలింపు వాహనాల కొరత ఉండటంతో సిరిసిల్ల పురపాలికలో మహిళా సంఘాలకు ఎన్ఎస్‌కెఎఫ్‌డీసీ (నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) కింద రుణాలు ఇస్తున్నారు. దీనికి రెండు సంఘాలు ముందుకొచ్చాయి. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. దీంతో వాహనాల సంఖ్య పెరుగుతుంది.

## తీరిన రహదారి అవస్థలు

నార్నూర్, : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులు బాగుపడ్డాయి. రాకపోకలు సాగించడానికి వీలులేని ఎన్నో రహదారులు నేడు తళతళలాడుతూ దర్శనమిస్తున్నాయి. అధ్వానంగా మారిన రోడ్డుపై ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు బారిన పడిన ఘటనలూ ఉన్నాయి. మండలంలోని మాల్కుగూడ రోడ్డుపై కాలినడకా కష్టంగా ఉండేది. ప్రజల ఇబ్బందులను గమనించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ సమన్వయంతో రహదారి అభివృద్ధికి రూ.1.25 లక్షలు మంజూరు చేయించారు. దీంతో మాల్కుగూడ నుంచి మలంగి వరకు ఏడు కిలో మీటర్ల మేర బీటీ రోడ్డు వేశారు. జడ్పీ చైర్మన్ ప్రత్యేక చొరవతో ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేశారు. బీటీరోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ప్రయాణం సాఫీగా సాగుతున్నది. ప్రయాణ కష్టాలు తీరడంతో నార్నూర్ నుంచి ఆసిఫాబాద్‌కు వెళ్లే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాల్కుగూడ నుంచి మలంగి వరకు రోడ్డు వేయడం సంతోషంగా ఉంది. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డాం. గతంలో పాలకులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు.

# అభివృద్ధి పనుల్లో వివక్ష

కోరుట్ల:కోరుట్ల పట్టణం రోజురోజుకు విస్తరించడంతోపాటు జనాభా భారీగా పెరిగిపోతుంది. పట్టణ ప్రజల సౌకర్యార్థం రెండుచోట్ల వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణాలు చేపడుతుండగా.. ఓ చోట నిధులు లేక ఏళ్ల తరబడి పనులు నిలిచి పోగా.. మరోచోట చేపట్టిన పనులు కొన్ని నెలల వ్యవధిలోనే వేగంగా జరుగుతున్నాయి. పాలకుల ముందుచూపు లేక పూర్తిస్థాయి అభివృద్ధి పనులకు కావాల్సినన్ని నిధులు కేటాయించంలో నిర్లక్ష్యం ప్రదర్శించడంతో ఏళ్ల తరబడి అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కోరుట్ల పట్టణానికి ఏకీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ మంజూరైంది. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలోని 1.20 గుంటల స్థలంను మార్కెట్‌శాఖకు కేటాయించారు. ఈస్థలంలో 2022 సెప్టెంబర్ 18న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు రూ.6.50 కోట్లతో నిర్మాణ పనులను ప్రారంభించారు. ఏకీకృత మార్కెట్‌ను మొత్తం మూడు విభాగాలుగా విభజించి వెజ్, నాన్‌వెజ్, పండ్ల మార్కెట్లు వేర్వేరుగా ఉండేలా నిర్మిస్తున్నారు. వెజ్ మార్కెట్‌లో 48 దుకాణాలు, నాన్‌వెజ్ మార్కెట్‌లో 28 దుకాణాలు, పండ్ల, పూల దుకాణాల మార్కెట్‌లో 16 చొప్పున మొత్తం 92 దుకాణాల సముదాయం ఉండేలా నిర్మాణం చేపడుతున్నారు. మిగిలిన మాంసం, చేపలను నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక కోల్డ్ స్టోరేజీని సైతం నిర్మించను న్నారు. వెజ్ మార్కెట్‌కు తీసుకువచ్చే కూరగాయలను శుభ్రం చేసేందుకు ప్రత్యేక నీటి వసతిని ఏర్పాటు చేస్తున్నారు. మూడు మార్కెట్లలో వెలుతురు, గాలి, ప్రజల రాకపోకలు సజావుగా సాగేలా 7 మీటర్ల ఎత్తులో సెల్ఫ్‌సైడ్‌రైస్‌రోప్‌లతో కూడిన రేకుల షెడ్లతో అధునాతన పద్ధతిలో మార్కెట్లను నిర్మించనున్నారు. మార్కెట్‌లోకి ప్రజలు, వ్యాపారులు ఏకకాలంలో వచ్చి పోయేలా పలు ప్రత్యేక ద్వారాలను ఏర్పాటు చేస్తున్నారు. మార్కెట్‌లోని వ్యర్థాలను ఆరుబయట పడేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. వ్యర్థాలను వెంట వెంటనే శుద్ధిచేసి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు ప్రత్యేకంగా బయోడిజాస్టర్ ప్లాంట్‌ను



నిర్మిస్తున్నారు. మార్కెట్‌కు వచ్చే ప్రజల కోసం ప్రత్యేక టాయిలెట్లు, మరుగుదొడ్లను నిర్మించనున్నారు. మార్కెట్లలోని నిల్వలకు రక్షణగా ఉండేలా చుట్టూ ప్రత్యేకంగా ప్రహరీ నిర్మించి రెండు ముఖద్వారాలను నిర్మించి గేట్లను అమర్చనున్నారు. పనులు చురుగ్గా సాగుతున్న ఏకీకృత మార్కెట్ పట్టణానికి చాలాదూరంగా ఉండటంతో ప్రజలు ఏ మేరకు వినియోగించుకుంటారో చూడాల్సి ఉంది. పట్టణంలోని గోదాం ఏరియాలో నిర్మించిన పాత రైతుబజార్‌ను వినియోగంలో లేదంటూ కూల్చివేసి ఆ స్థలంలో వెజ్, నాన్‌వెజ్ నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ పాలకులు నిర్ణయించారు. ఇందుకోసం 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.50 కోట్లను కేటాయించారు. 2019 జులై 1న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పనులను ప్రారంభించారు. సెల్లార్‌తోపాటు పైఅంతస్తులో ఆధునాతన మార్కెట్ భవనం నిర్మించి వసతులు కల్పించాల్సి ఉంది. సెల్లార్ కోసం మట్టి తవ్వి ఒక స్లాబ్‌పోశారు. పైఅంతస్తు కోసం పిల్లర్లను పోసి మూడేళ్లుగా వదిలేశారు. మార్కెట్ పూర్తిస్థాయి నిర్మాణం కోసం కావాల్సిన నిధులు లేవంటూ ఏళ్లతరబడి నిర్లక్ష్యంగా వదిలేశారు. వర్షాకాలంలో నెలల తరబడి సెల్లార్‌లో వర్షపు నీరు నిలిచి దోమలకు, క్రిమికీటకాలకు నిలయంగా మారింది.

# యూట్యూబ్ చూసి నకిలీ నోట్ల ముద్రణ

కడప, : కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో కలకలం రేపుతున్న నకిలీ నోట్ల కేసులో కీలక వివరాలను దర్యాప్తు అధికారులు సేకరించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో ఒకరైన పుల్లలరేవు రాజు వ్యవహారమే ప్రత్యేకాంశంగా మారింది. నకిలీ నోట్లను కాస్త పరిజ్ఞానమున్న వారు ఇట్టే గుర్తిస్తారు. రాజు తయారు చేసిన నోట్లు అసలును పోలినట్లే నాణ్యంగా ఉన్నట్లు అధికారుల విచారణలో తేలింది. దీనికి కారణం.. యూట్యూబ్ చూసి నోట్లు ముద్రించే విధానం రాజు నేర్చుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. రాజు ముద్రించే నోట్లను నకిలీవని త్వరగా గుర్తించడం సాధ్యం కాదని, ముద్రణ అవసరాల కాగితం కోసం పలు ప్రాంతాలలో పరిశీలించి ఎంపిక చేసుకున్నట్లు ఓ అధికారి తెలిపారు. బార్లు, థియేటర్లు, పెట్రోలు బంకులు, పబ్‌లను లక్ష్యంగా చేసుకుని నగదును మార్చేందుకు నిందితులు రజని, చరణ్‌సింగ్ తదితరుల సహకారం తీసుకున్నట్లు వివరించారు. దొంగనోట్ల కుంభకోణంలో కీలక పాత్రధారిణి, ప్రొద్దుటూరు వైకాపా నాయకురాలు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టరుగా రజనీ తమ పదవుల అండతోనే నేర సామ్రాజ్యం వైపు అడుగులు వేశారు. గతంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురి నుంచి రూ.లక్షలాదిగా వసూళ్లకు పాల్పడి చివరికి ఐపీ పెట్టి అందరినీ మోసం చేయడంతో అప్పట్లో ఆమెపై పోలీసు కేసు నమోదైంది. కొంత కాలం కడప కేంద్రంగా నివాసం ఉంటూ కార్యకలాపాలు నడిపించిన ఆమె వైకాపా అధికారంలోకి రాగానే ప్రొద్దుటూరు చేరుకుని నేతలకు పరిచయమైంది. స్థానిక నేతల నుంచి మంత్రులు, సలహాదారులతో ఫొటోలు తీసుకుని వీటిని ఆసరా చేసుకుని అక్రమాలకు తెరలేపారు.



దొంగనోట్ల వ్యవహారంలో నిందితుడైన చరణ్‌సింగ్ రజనికి సమీప బంధువుగా ప్రచారం జరుగుతోంది. ఈయన ప్రొద్దుటూరులో ప్రజారోగ్యశాఖ డీఈ కార్యాలయంలో పొరుగుసేవల కార్మికునిగా విధులు నిర్వహించారు, విధుల్లో ఉండగానే దొంగనోట్ల మార్పిడికి రజని రంగంలోకి దించినట్లు ప్రచారం జరుగుతోంది. రజనికి విజయవాడలో ఆస్తులున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈమె చరవాణి ఆధారంగా కర్ణాటక పోలీసులు విచారణ ముమ్మరం చేయడంతో స్థానికంగా కొందరి నేతల్లో వణుకు మొదలైంది. చరవాణి నంబర్లు, సందేశాలు, వాట్సాప్‌ల ఆధారంగా దొంగనోట్ల మార్పిడి ముఠాలో ఇంకా ఎవరున్నారనే విషయమై దర్యాప్తు సాగిస్తున్నారు. నోట్ల తయారీ ప్రాంతాలు, ఎక్కడెక్కడ మార్చారనే విషయాలు రాబట్టే ప్రయత్నాల్లో కర్ణాటక పోలీసులున్నారు. త్వరలో ప్రొద్దుటూరు, కడప, జమ్మలమడుగు ప్రాంతాల్లో విచారణకు కర్ణాటక పోలీసులు రానున్నట్లు సమాచారం..

# బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ఎస్సై అవగాహన



నార్పల : మండల పరిధిలోని కేశేపల్లి పప్పూరు పాఠశాలల్లో విద్యార్థినీలకు సైబర్ క్రైమ్ బాల్య వివాహాలపై ఎస్సై రాఘవరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. చదువుకునే పిల్లలకు ఎవరైనా తల్లిదండ్రులు బలవంతంగా పెళ్లి చేయాలని చూస్తే చైల్డ్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు కూడా అధికమయ్యాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి మీ ఆధార్ నెంబర్లు బ్యాంక్ అకౌంట్‌లు అడిగితే చెప్పకూడదని అలా చెబితే ఖాతాల్లో ఉన్న డబ్బులు మొత్తం మాయం చేస్తారని దీనిపైన విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఆర్థిక లావాదేవీ లకు సంబంధించి ఎలాంటి సమాచారం అయినా సమీపంలోని బ్యాంకు లకు స్వయంగానే వెళ్లి అధికారులతోనే మాట్లాడి తెలుసుకోవాలని ఫోన్లలో ఎలాంటి సమాచారం తెలపకూడదని వివరించారు. 1930, 100 లకు సమాచారం అందివ్వాలని తెలిపారు.ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు కూడా అధికమయ్యాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి మీ ఆధార్ నెంబర్లు బ్యాంక్ అకౌంట్‌లు అడిగితే చెప్పకూడదని అలా చెబితే ఖాతాల్లో ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఈశ్వ రయ్య, పోలీస్ సిబ్బంది చలపతి, నందగోపాల్, దివాకర్, హరి, రాము, రామాంజనేయులు, గౌస్ మసూద్, హరినాథ్ రెడ్డి, నాయక్, ఆదినా రాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయం.. నిధుల్లేక నిరుత్సాహం

# అసంపూర్తిగా విద్యుత్తు దహన వాటికలు

చిత్తూరు: 2019లో 14వ ఆర్థిక సంఘం నిధులతో రూ.1.80 కోట్లతో పనులు చేపట్టగా ఇప్పటికీ గోడల నిర్మాణమే పూర్తయింది. పైకప్పు నిర్మించాల్సి ఉంది. ఇదే పని చేపట్టడానికి మరో రూ.80 లక్షలతో కొంతకాలం క్రితం 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదనలు పెట్టారు. పనులు ఎప్పుడు పున: ప్రారంభమవుతాయి? ఎప్పుడు అందు బాటులోకి వస్తుందో తెలియని పరిస్థితి. అడుగు భూమి కోసం అన్నద మ్ముల మధ్య అనుబంధాలు తెగుతున్నాయి.. మనిషి చనిపోయిన తర్వాత పూడ్చటానికి ఆరు అడుగుల నేల లేక కుటుంబసభ్యులు, ఆత్మీయులు ఇబ్బందులు పడుతున్న తరుణమిది.. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పట్టణాల్లో శ్మశానాల సమస్య తీవ్రంగా ఉంది.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధి విస్తరిస్తుండటం, జనాభా పెరుగు తుండటంతో శ్మశానాలూ అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వృద్ధాప్యం, అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఎవరైనా మరణిస్తే మరుభూమిలో స్థలం లేక అవస్థలు పడుతున్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని నగరాలు, పట్టణాల్లోని శ్మశాన వాటికలు సమస్యలకు నిలయంగా మారాయి. నీళ్లు, రహదారి సౌకర్యం లేక లేక మృతుల కుటుంబీకులు, బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. భూములకు విలువ పెరగడంతో చాలాచోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. చిత్తూరు నగరంలో సుమారు 20 వరకు శ్మశాన వాటికలు ఉండగా అధిక శాతం ప్రాంతాల్లో కనీస సదుపాయాలు కరవయ్యాయి. ఈక్రమంలోనే చిత్తూరు నగరంలోని కైలాసపురంలో మూడేళ్ల క్రితం విద్యుత్తు దహన వాటిక పనులు మొదలుకాగా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. 14వ ఆర్థిక సంఘం నిధులు వెనక్కు పోవడంతో తాజాగా 15వ ఆర్థిక సం ఘం నిధులతో ప్రతిపాదనలు పెట్టినా.. పనులు ప్రారంభం కాలేదు. ఇది పూర్తయితే కొంతమేర కాలుష్యం కూడా తగ్గుముఖం పడుతుంది. పుంగనూరు, పలమనేరు, నగరి పురపాలికల్లోనైతే ప్రతిపాదనలు కూడా లేవు. కుప్పంలోనూ ఇదే పరిస్థితి. శ్రీకాళహస్తి పురపాలికలో రూ.2 కోట్లతో విద్యుత్తు దహన వాటిక నిర్మించాలని నిర్ణయించగా పనులు



నెమ్మదిగా జరుగుతున్నాయి. ప్రస్తుతం సంబంధిత యంత్రాన్ని బిగించే పని మిగిలి ఉంది. మంత్రి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియో జకవర్గం పుత్తూరులో గుత్తేదారుకు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిపేశారు. తిరిగి ఎప్పుడు చేపడతారన్నది ప్రశ్నార్థకంగా మారింది. తిరుపతిలో 9 శ్మశాన వాటికలు ఉన్నాయి. అందులో హరిశ్చంద్ర శ్మశాన వాటికను రూ.90 లక్షలతో ఆధునికీకరించారు. బాలాజీ కాలనీలో శ్మశానాన్ని తుడా, కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేయాలని తలచి పనులకు శంకుస్థాపన జరిగి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. లక్ష్మీపురం సర్కిల్‌లోని శ్మశాన వాటికను 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి చేయాలని పులుమార్లు టెండర్లు ఆహ్వానించినా గుత్తేదారులు ముందుకురాలేదు. ఇటీవల కౌన్సిల్ సమావేశంలో చర్చించి మధ్యేమార్గంగా గుత్తేదారులకు పనులు అప్పగించారు. ప్రస్తుతానికి ప్రహరీనే నిర్మిచారు. శ్మశానాల్లో స్థల సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం విద్యుత్తు దహన వాటికల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వివిధ పథకాల కింద పనులు ప్రారంభించినా బిల్లులు రాక గుత్తేదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా వీటిని మధ్యలోనే వదిలేస్తున్నారు. మరికొన్ని పురపాలికల్లో ప్రతిపాదనలు కూడా లేవు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమ స్యను పరిష్కరిస్తే నగర, పట్టణ వాసులకు

# మూడేళ్లైనా.. పునాదులకే పరిమితం

ముదిగుబ్బ, : శ్రీసత్యసాయి జిల్లాలో ప్రాథమిక ఆసుపత్రి భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు41, పట్టణ ఆరోగ్య కేంద్రాలు 18, కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు 7, ఏరియా ఆసుపత్రులు 2 ఉన్నాయి. వీటిలో చాలావరకు భవనాలు శిథిలావస్థకు చేరాయి. వర్షాలకు కారుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉ ంచుకుని తెదేపా ప్రభుత్వ హయాంలోనే నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు. ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, పెనుకొండ నియోజకవర్గాల్లో ఆరు నూతన భవనాల నిర్మాణం, రెండు పీహెచ్‌సీలకు మరమ్మతులు చేపట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వం మారడం, బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు చేతులెత్తేశారు. మరోవైపు పాత భవనాల పెచ్చులు ఊడిపడటం, వర్షాలకు గదులు కారడం, పడకల కొరత, ఇరుకు గదులతో రోగులకు అవస్థలు తప్పడంలేదు. కొత్త భవనాలు మూడేళ్లయినా పునాది దశలోనే ఉన్నాయి. సోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం మరమ్మతుకు రెండేళ్ల కిందట నాడు – నేడు కార్యక్రమం కింద రూ.44 లక్షలు కేటాయించారు. పైకప్పు మరమ్మతులు, సీసీ రోడ్డు, విద్యుత్తు పనులు పూర్తి చేశారు. వీటికి సంబంధించి బిల్లులు అందకపోవడంతో గతేడాది సెప్టెంబరులో గుత్తేదారు పనులను నిలిపివేశారు. ఫ్లోరింగ్, ఆర్చ్ నిర్మాణం, ల్యాబ్, మరుగుదొడ్ల మరమ్మతులు, రంగులు వేయాల్సి ఉ ంది. ఆసుపత్రిలో రోజుకు ఓపీ సంఖ్య 120 నుంచి 150 ఉంటోంది.



అరకొర మరమ్మతుల కారణంగా గోడలన్నీ అపరిశుభ్రంగా మారాయి. కనీస సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, మాత్రలు ఇచ్చే గది మినహా మిగిలినవన్నీ వర్షానికి కారుతున్నాయి. దీంతో 2019లో నూతన భవన నిర్మాణానికి రూ.1.88 కోట్లు మంజూరు చేశారు. గుత్తేదారులు పునాది నిర్మించి వదిలేయడంతో వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. ఇక్కడ రోజుకు 100 వరకు ఓపీ ఉంది. వర్షం వచ్చిన ప్రతిసారి రోగులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ముఖ హాజరు రద్దు చేయాలి : సిఐటియు

బిక్కవోలు:ముఖ హాజరును రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ డిమాండ్ చేశారు.బిక్కవోలులో సిఐటియు మండల అధ్యక్షులు బి.మార్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ముఖ హాజరును ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే కొన్ని శాఖల్లో ఇది అమల్లో ఉందన్నారు. ఈ విధానంలో అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వాటిని పరిష్కరించకుండానే, స్కీమ్ వర్కర్లు, చిరు ఉద్యోగులకు ముఖ హాజరు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బయోమెట్రిక్ విధానంలోనే అనేక సాంకేతిక సమస్యలు వచ్చాయని వాటిని సైతం పరిష్కరించలేని ప్రభుత్వం, ముఖ హాజరులో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరిస్తుందని ప్రశ్నించారు. అరకొర జీతాలతో కాలం వెలదీస్తున్న చిరు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చే కొత్త విధానాలతో మరింత నష్టపోతారన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ హాజరును విరమించుకోవాలని



కోరారు. కింది స్థాయిలో స్కీం వర్కర్లు, మున్సిపల్ కార్మికులు వంటి వారు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తాననే హామీని అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి టికె.వెంకటేశ్వరరావు, నాయకులు రాజకుమారి, పి.లక్ష్మి, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# చెడు అలవాట్లను దూరం చేయాలి : కలెక్టర్



రాజమహేంద్రవరం:పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని,వాటికి దూరంగా ఉంచే క్రమంలో చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) ద్వారా 'పిల్లల కోసం భద్రత, భద్రతా మాన్యువల్'పై శిక్షణ, కోట్పా చట్టం, జువెనైల్ అండ్ జస్టిస్ చట్టం–2015 నిబంధనలపై జిల్లా స్థాయి సంయుక్త కా ర్యాచరణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి అధికారులు నివేదికను సిద్ధం చేయాలన్నారు. మత్తు పదార్థాలు కలిగిన మందులు డాక్టర్ల సిఫార్స్ లేకుండా జరిపే విక్రయాలకు సంబంధించి జిల్లా మేజిస్ట్రేట్ ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించి, పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ప్రతి మెడికల్ షాప్ వద్ద విధిగా సిసిటివి ఏర్పాటు చేయాలన్నారు. మద్యం విక్రయించే ప్రస్తుత దుకాణాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. స్కూల్ చెంత సిగరెట్లు అమ్మే షాపుల వివరాలను అందించాలన్నారు. షెడ్యూల్ చేయబడిన హెచ్ అండ్ ఎక్స్ ఔషధాలను విక్రయించే షాపుల్లో అమ్మకాలు డిజిటలైజేషన్ జరిగిందా లేదో తనిఖీ చేపట్టాలని సూచించారు. డి–అడిక్షన్ కౌన్సెలింగ్‌పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.

## 'గడపగడపకూ'లో సమస్యలన్నీ

# పరిష్కరిస్తాం :ఎమ్మెల్యే కుందురు



మార్కాపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో 7వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటి వద్దకు రావడం జరుగతోందన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలతో పాటు మీకు అర్హత ఉండీ సంక్షేమం అందకపోయినా చెప్పవచ్చన్నారు. సంక్షేమం రాని వారికి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుల్లో నీటి సమస్య లేకుండా పనిచేశామన్నారు. రహదారులు, మురుగు కాలువలు ఒక్కొక్కటిగా నిర్మాణం చేపడుతున్నామ న్నారు. ఇటీవల నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

తెనాలి : పంటలకు కనీస మద్దతు ధర కల్పించేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని, ఇందు కోసం చేసే పోరాటాల్లో అన్ని పార్టీలూ కలిసి రావాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ చైనా, అమెరికా, జపాన్ వంటి పలు దేశాలు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. అయితే ఇండియాలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందన్నారు. మరోవైపు కార్పొరేట్లకు రూ.11 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన కేంద్రం, రూ.4 లక్షల కోట్ల రైతుల రుణమాఫీకి సిద్ధమవడం లేదని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకపోవటంతో రైతుల నష్టాల పెరిగి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేరళ తరహాలో రుణ విమోచన చట్టం పార్లమెంట్‌లో ఆమోదానికి ఢిల్లీ రైతు ఉద్యమం స్ఫూర్తితో సిద్ధం కావాలని, దీనికి అన్ని పార్టీలూ మద్దతివ్వాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్నా శివశంకరరావు, కంచుమాటి అజరుకుమార్ మాట్లాడుతూ రైతు సమస్యలపై చర్చించేందుకు ఈనెల 19న గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో తూకం,



తేమ పరిశీలించే పరికరాలు, పంట కొనుగోలుకు గోతాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు కూలీ సంఘం నాయకులు బి.సాంబశివరావు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఎ.భాస్కరరావు, సిపిఐ నాయకులు బి.కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎం.చిట్టిబాబు, పి.శివకుమార్, టిడిపి నాయకులు ఎం.రామరాజు, టి.శ్రీనివాసరావు మాట్లాడారు. రైతు సంఘం నాయకులు వి.సాంబశివరావు, కెవి సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు, టి.బ్రహ్మేశ్వరరావు, అమ్మిరెడ్డి, ఎం.సాంబశివరావు, టి.వెంకటేశ్వర్లు, బాలస్వామి, కె.తారకేశ్వరరావు పాల్గొన్నారు. క్వింటాళ్ ధాన్యానికి రూ.3 వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని సమావేశం ఆమోదించగా 21 మందితో డెల్టా రైతుల ఐక్య కార్యాచరణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సౌర విద్యుత్తు కొండ దిగేనా ..?



విజయనగరం :విజయనగరం నగరపాలక సంస్థ అవసరాల కోసం ద్వారపూడి వద్ద ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సౌర విద్యుత్తు ప్లాంటు పునర్వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. రూ.4.64 కోట్లతో ఐదు ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్లాంటును 2017 జులై 9న అప్పటి కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు ప్రారంభించారు. అప్పట్లో విజయనగరం పురపాలక సంఘంగా ఉండేది. దీని ఏర్పాటుకు అయిన ఖర్చు నాలుగు నుంచి ఐదేళ్లలో తిరిగి వచ్చేలా రూపొందించారు. నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్‌కు చెందిన సావిత్రి సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారు. రోజుకు 4 వేల నుంచి 4500 యూనిట్లు ఉత్పత్తి అయ్యేలా లక్ష్యం నిర్దేశించారు. ద్వారపూడిలో ఊరికి దూరంగా కొండపై ఉండటంతో ప్లాంటుకు రక్షణ కరవైంది. తరచూ తీగలు చోరీకి గురవుతుండటంతో పాటు నిర్వహణ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుదాఘాతం కారణంగా 2019 డిసెంబరు నుంచి తొమ్మిది నెలల పాటు ప్లాంటు పనిచేయలేదు. తర్వాత బాగు చేయడంతో నెల రోజులు అందుబాటులోకి రాగా.. ప్రస్తుతం మరమ్మతులకు గురైంది. ఫలితంగా నగరపాలక సంస్థ సౌర విద్యుత్తు అందుబాటులో లేక నెలకు రూ.10 లక్షల వరకు బిల్లులు కట్టాల్సి వస్తోంది. ప్రస్తుతం మరో చోటుకు ప్లాంటును మార్చాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గురువారం నగరపాలక కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు, నెడ్‌క్యాప్ జిల్లా ప్రబంధకుడు ఎం.విజయకుమార్‌రాజు, ఈఈ శ్రీనివాసరావు, సర్వేయర్ సింహాచలం కేఎల్ పురంలో రెండు స్థలాలు, బాలాజీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ సమీపంలోని స్థలాన్ని పరిశీలించారు. ఇందుకు నాలుగు ఎకరాలు అవసరం కాగా.. ఒకేచోట అంత స్థలం అందుబాటులో లేకపోవడంతో రెండు చోట్ల ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం కొండపై సాంకేతికపరంగా ఎలాంటి సమస్య లేదు. అయితే తరచూ దొంగలు తీగలు కోస్తుండటంతో ఇన్వర్టర్లు కాలిపోయి నష్టం ఎక్కువగా వస్తోంది. నిర్వహణ కూడా కష్టం కావడంతో నగరపాలక సంస్థకు నెడ్ క్యాప్ అధికారులు కొన్ని సూచనలు చేశారు.

# రెడ్ హాట్ ఫోటో షూట్స్ తో డోస్ పెంచింది



రియా చక్రవర్తి.. ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. తెలుగు ప్రేక్షకులకు ముందుకు తూనీగా తూనీగా అనే సినిమాతో వచ్చింది. హీరోయిన్ గా ఆ సినిమా తో ఎంట్రీ ఇచ్చి తెలుగు లో మళ్లీ కనిపించకుండా పోయింది. బాలీవుడ్ లో ఈ అమ్మడు సినిమా ఆఫర్లు దక్కించుకుంటూ మెల్ల మెల్లగా కెరీర్ ను బిల్డ్ చేసుకుంటూ ఉండగా బాలీవుడ్ యంగ్ హీరో దివంగత సుశాంత్ సింగ్ రాజ్ పూత్ ప్రేమలో పడింది. ఆయన ఆత్మహత్య కేసు కాస్త రియా చక్రవర్తి పై పడింది. అతడికి డ్రగ్స్ ను సరఫరా చేయడంతో పాటు మానసికంగా ఇబ్బంది పెట్టింది అంటూ ఆమె పై ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసు విషయంలోనే కాకుండా డ్రగ్స్ కేసులో కూడా రియా చక్రవర్తి జైలుకు వెళ్లి వచ్చింది. ప్రస్తుతం బెయిల్ పై ఉన్న రియా చక్రవర్తి సినీ కెరీర్ ఖతం అయ్యిందని అంతా అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా మెగా స్టార్ అమితాబచ్చన్ మూవీ లో ఛాన్స్ దక్కింది. బుల్లి తెర మరియు వెండి తెరపై మళ్లీ బిజీ అయ్యేందుకు ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో ఈ అమ్మడు మునుపటి మాదిరిగా ఇన్ స్టా లో తన హాట్ ఫోటో షూట్స్ ను షేర్ చేయడం మొదలు పెట్టింది. ఈమద్య కాలంలో నార్మల్ అండ్ రెగ్యులర్ ఫోటో షూట్స్ ను షేర్ చేస్తూ వస్తున్న ఈఅమ్మడు ఇప్పుడు మెల్ల మెల్లగా డోస్ పెంచింది. హాట్ ఫోటో షూట్స్ తో రెచ్చి పోతోంది. తాజాగా ఈ రెడ్ హాట్ ఫోటో లను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమద్య కాస్త బరువు పెరిగినట్లుగా అనిపించిన ఈ అమ్మడు సినిమాల్లో నటించే అవకాశాల కోసం మళ్లీ బరువు తగ్గింది.

# నువ్వులే కదా అని తీసిపారేయొద్దు..!

నువ్వులలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నువ్వులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. నూనెతో సమృద్ధిగా ఉండే ఈ చిన్న గింజలు ప్రోటీన్, విటమిన్లు , యాంటీఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. నువ్వులు నూనెలో పుష్కలంగా ఉంటాయి, ఇది మీ చర్మం, ఎముకలు, జుట్టుకు గొప్ప ప్రయోజనాలు అందిస్తుంది. మీరు సూప్ లేదా సలాడ్‌లో గార్నిషింగ్‌గా నువ్వులను ఉపయోగించవచ్చు. నూనెలో ఎముకలను ఆరోగ్యంగా ఉంచే సమ్మేళనాలు నువ్వుల్లో ఉన్నాయి. ఇవి కాలేయం, చర్మానికి కూడా మేలు చేస్తాయి. నువ్వులు తెల్లగా లేదా నల్లగా ఉండవచ్చు, దాని ప్రతి గింజలో ఆరోగ్యానికి సంబంధించిన అంశం ఉంటుంది.

విటమిన్: ఎ, సి మినహా, అన్ని అవసరమైన పోషకాలు ఇందులో ఉన్నాయి, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఐరన్, జింక్, ప్రోటీన్, కాపర్, మెగ్నీషియం , కాల్షియం కూడా విటమిన్-బి , ఫ్యాటీ యాసిడ్స్ కలిగిన నువ్వులలో పుష్కలంగా లభిస్తాయి. 100 గ్రాముల నువ్వులు 1000 మిల్లీగ్రాముల కాల్షియంను ఇస్తుంది, ఇది ఎముకలకు కూడా మంచిదని భావిస్తారు. నువ్వుల ప్రభావం వేడిగా ఉంటుంది కాబట్టి చలికాలంలో తింటే శరీరానికి శక్తి వస్తుంది. అందుకే చలికాలం ప్రారంభమైన వెంటనే చాలా మంది నువ్వులను ఆహారంలో చేర్చుకుంటారు. నువ్వులు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసుకుందాం.

ఎముకల ఆరోగ్యం : నువ్వులలో ముఖ్యంగా కాల్షియం, ఫాస్పరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఖనిజాలు కొత్త ఎముకలను నిర్మించడంలో, ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నువ్వులను వేయించి లేదా మొలకెత్తించి తినవచ్చు. నువ్వుల్లో సెసమిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుంది.

అధిక కొలెస్ట్రాల్ : నువ్వులను క్రమం తప్పకుండా తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ , ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది గుండె



జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.నువ్వులు మెగ్నీషియం , మంచి మూలం. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. లిగ్నన్స్, విటమిన్ ఇ , ఇతర యాంటీ ఆక్సిడెంట్లు వంటి నువ్వుల గింజలలో లభించే అనేక పోషకాలు మీ సిరల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయని, ఇది ఆరోగ్యకరమైన రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.



# 3 రోజుల్లో కొవ్వును...!

## అయినా మైనంలా కరిగిస్తుంది

ఈ రోజుల్లో ఎక్కువ మంది ఎదుర్కొనే సమస్యల్లో అధిక బరువు సమస్య అనేది ఒకటి. అధిక బరువు కారణంగా ఎన్నో రకాల సమస్యలు వస్తాయి ఈ సమస్యల నుంచి బయటపడటానికి ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే ఫలితాన్ని ఇవ్వవు.కొంతమంది బరువు తగ్గడానికి వ్యాయామం చేస్తూ ఉంటారు. మరికొంతమంది కఠినమైన డైట్ చేస్తూ ఉంటారు. అధిక బరువు తగ్గడానికి ఇప్పుడు చెప్పేది చాలా చక్కగా పనిచేస్తుంది. ఈ డ్రింక్ ఎలాతయారు చేయాలి.. ఎలా తీసుకోవాలి అనే విషయాలను వివరంగా తెలుసుకుందాం.

# వాస్తవ సంఘటన ఆధారంగా....!



– అంతం కాదిది ఆరంభం

క్రసెంట్ సినిమాస్, కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నూతన దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'అంతం కాదిది ఆరంభం'.

# గురువు సుకుమార్ గురించి శిష్యులు మనసులో మాట..!



టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుల గురించి చెప్పాల్సిన పనిలేదు. సక్సెస్ ఫుల్ దర్శకులెంత మంది ఉన్నా? సుకుమార్ శిష్యుల సక్సెస్ లెక్క వేరే. బుచ్చిబాబు సానా..పల్నాటి సూర్య ప్రతాప్.. శ్రీకాంత్ ఓదెల.. కార్తీక్ వర్మ లాంటి వారు తొలి సినిమాతోనే ఫేమస్ అయ్యారు.

మరి ఆ గురువు గురించి శిష్యుల మనసులో మాటేంటో ఓసారి చూద్దాం. 'కుమారి 21 ఎఫ్' తో దర్శకుడిగా పరిచయమైన సూర్య ప్రతాప్ ఏమంటున్నారంటే.. 'ఆర్య' నుంచి 'నేనొక్కడినే' వరకూ అన్నయ్యతో పనిచేసా. తన ఆలోచన విధానానికి మంత్ర ముగ్ధులైపోతాం. ఆయన నుంచి నేర్చుకోవడానికి బానిసలైపోతాం. ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. నాకు ఆయనే ఐదు కథలిచ్చారు. అందులో కొన్ని తిరిగి ఇవ్వమని అడిగారు. కానీ ఇవ్వనని చెప్పా. ఇద్దరి మధ్య అలాంటి స్నేహం ఉంది' అన్నారు. 'ఉప్పెన' తో దర్శకుడిగా పరిచయమైన బుచ్చిబాబు ఇప్పుడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 16వ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన ఏమంటున్నాడంటే?.. '100 పర్సంట్ లవ్' నుంచి 'రంగ స్థలం' వరకూ ఆయనతో పనిచేసా. ఏ ఫిల్మ్ స్కూల్ ఇవ్వని అనుభవం..విజ్ఞానం ఆయన అందించారు.

# బిజినెస్‌లోకి ఆలియా భట్...!



హిందీ సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్ లలో ఒకరిగా కెరియర్ ను కొనసాగిస్తున్న ఆలియా భట్ గురించి ప్రత్యేకంగా ఇండియన్ సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాల్లో నటించిన ఆలియా తన అందంతో మాత్రమే కాకుండా తన అభినయంతో తన నటన తో ఎంతో మంది ప్రేక్షకులను అలరించి ఎంతో మంది అభిమానుల అభిమానాన్ని సంపాదించుకుంది. ఇది ఇలా ఉంటే పోయిన సంవత్సరం దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో మెగా పవర్ స్టార్‌రామ్ చరణ్ ... యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోలుగా రూపొందినటువంటి భారీ బడ్జెట్ తెలుగు సినిమా "ఆర్ ఆర్ ఆర్" మూవీ లో ఆలియా ... రామ్ చరణ్ సరసన హీరోయిన్ గా నటించింది.భారీ అంచనాల నడుమ తెలుగు , తమిళ , కన్నడ , మలయాళ , హిందీ భాషలలో విడుదలైన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా అదిరిపోయే రేంజ్ కలెక్షన్ లను వసూలు చేసి భారీ బ్లాక్ బాస్టర్ విజయాన్ని బాక్స్ ఆఫీస్ దగ్గర నమోదు చేసుకుంది. ఇది ఇలా ఉంటే ఇప్పటికే సినిమాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీసినిమా లతో పాటు బిజినెస్ రంగం లోకి కూడా అడుగు పెట్టబోతున్నట్లు తెలుస్తోంది.

# లేటు వయసులో కూడా ఈ గ్లామర్ ఏంటి మేడమ్..?

బాలీవుడ్ లో అందాల భామలు గ్లామర్ షో విషయంలో చాలా అడ్వాన్స్ గా ఉంటారనే సంగతి అందరికి తెలిసిందే. లేటు వయస్సులో కూడా ఘాటు అందాలతో రెచ్చగొడుతూ ఉంటారు. అలాంటి వారిలో మలైకా అరోరా ఒకరు. ఈ బ్యూటీ షారుఖ్ ఖాన్ దిల్ సే సినిమాలో చయ్య చయ్య సాంగ్ ద్వారా బాలీవుడ్ లోకి ఐటెం క్వీన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా వరుస అవకాశాలు సొంతం చేసుకుంది.

ఈమె నటిగా చేసిన మూవీస్ కంటే ఐటెం సాంగ్స్ ద్వారానే పాపులర్ అయ్యింది.

తెలుగులో కూడా గబ్బర్ సింగ్ లో కెవ్వు కేక సాంగ్ తో కుర్రాళ్ళని ఉర్రూతలూగించింది. షారుఖ్ ఖాన్ తమ్ముడు అర్బాజ్ ఖాన్ ని 1998లో ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ ముద్దుగుమ్మ 2017లో అతనికి విడాకులు ఇచ్చేసింది. ఈ బ్యూటీ చివరిగా అన్ యాక్షన్ హీరో మూవీలో ఐటెం సాంగ్ చేసింది. ఈ బ్యూటీ ఇన్స్టాగ్రామ్ లో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా హాట్ ఫోటోషూట్ లతో రెచ్చిపోతుంది. ఈ బ్యూటీ 40 ఏళ్ళు దాటినా కూడా గ్లామర్ తో మెరిసిపోతూ ఉంటుంది. తన అందంతో అమ్మడు ఏకంగా కుర్ర హీరో అర్జున్ కపూర్ ని లైన్ లో పెట్టి డేటింగ్ చేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ అమ్మడు మరోసారి తనలోని హాట్ నెస్ తో మతిపోగొట్టేసింది. ట్రావెల్ లీజర్ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ఇచ్చిన స్టిల్స్ మామూలుగా లేవు. అమ్మడు ఎద అందలతోనే కాకుండా థైస్ అందాలతో కూడా మతిపోగొట్టేసింది. గతంలోనే ఇంతకంటే హై రేంజ్ లో బికినీ అందాలు ఆరబోసిన అమ్మడు ఇప్పుడు ఈ లుక్ లో కూడా షాక్ ఇచ్చింది. ఇక ఫోటోలకు స్టిల్స్ ఇవ్వడంలో ఎవరైనా సరే మలైకా ముందు పోటీకి రారు అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com